305325

హైదరాబాదు ఎడిషన్
ఉదయం *
హైదరాబాదు
సోమవారం
11-9-1978
THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

HYDERABAD EDITION
సంపుటం: 63
సంచిక: 153
పుటలు: 6
వెల: 30 పైసలు

వరద ప్రమాద నిరోధానికి రు. 700 కోట్ల పంచవర్ష పథకం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: వరద నిరోధ పథకాలక్రింద వచ్చే అయిదేళ్లలో రు. 700 కోట్ల రూపాయలు ఖర్చు పెట్టనున్నట్లు కేంద్ర నీటి పారుదలశాఖ కార్యదర్శి శ్రీ సి.సి. పటేల్ పత్రికలవారికి తెలియచేశారు. ఈ మొత్తాన్ని స్వల్పకాలిక, మధ్యకాలిక వరద నిరోధ పథకాలపై ఖర్చు చేయటం జరుగుతుందని ఆయనచెప్పారు.

గత 27 సంవత్సరాల కాలంలోనూ వరద నిరోధ పథకాలక్రింద ఖర్చుపెట్టిన మొత్తం 30 కోట్ల రూపాయలు మాత్రమేనని ఆయన అన్నారు.

వరదల నిరోధానికి ఉత్తర భారత్ నదుల ఎగువభాగాన కొన్ని జలాశయాలు నిర్మించవలసి వుంటుందనీ, ఈ సందర్భంగా రప్తీ, తాప్తీ, కొసలనదులపుంటనీ, ఈ సందర్భంగా భారత్—నేపాల్‌లు సమష్టిగా పూనుకొనవలసివుంటనీ, ఈ సందర్భంగా రప్తీ, తాప్తీ, నర్మదా నదుల ఎగువ భాగాన మూడు జలాశయాలు నిర్మించే విషయమై నేపాల్‌తో చర్చలు జరుపుతున్నామనీ ఆయన వివరించారు. ఉభయ దేశాలకూ సంబంధంకల ఈ ప్రాజెక్టులకు ఎంత ఖర్చుకాగలదోయప్పుడే కచ్చితంగా చెప్పజాలమని ఆయన అన్నారు.

వరద నిరోధ పథకాలక్రింద నదుల గట్లను బలియం చేయటం, అటవీ సంపదను పెంపొందించటం, చెట్లు నాటటం మున్నగు కార్యక్రమాలు కూడ చేపట్టబడగలవని ఆయన చెప్పారు.

ఇప్పటి అపూర్వమైన వరదలకు, ఈ వరదల్లో యింత నష్టం సంభవించటానికి సరిహద్దుక ప్రాంతాలలో వానలు పడటమే కాక మూడవదు వేసిన కానిపనులు కూడ కారణమన్నారు. ఎగువ ప్రాంతాలలో అడవులు కొట్టివేయబడటం వల్ల నీరు నిరాటంకంగా నదులలోకి వచ్చి వరదలు తందనీ, ఆ నీటితో పాటు మట్టి వల్ల నదీగర్భాలు మేట పడిపోయాయనీ ఆయన అన్నారు. నదీగర్భాలను పూడిక తీయటం భరించజాలనంత ఖర్చుతో కూడిన విషయమని ఆయన అన్నారు.

గతంలో బీడుగా పడి వున్న ప్రాంతాలు కూడ యిప్పుడు సేద్యం క్రిందికి రావటంతో, అక్కడ వర్షాలు పడటం వల్ల యిప్పుడు నష్టం అధికమైందనీ ఆయన అన్నారు.

బ్రహ్మపుత్ర నది వరదలను అరికట్టే విషయంలో భారత్—చైనాలు సమష్టి చర్య అవసరం కాగలదా అని ఒక విదేశీ విలేఖరి ప్రశ్నించగా, అలాంటి అవసరం ఏమీ లేదని శ్రీ పటేల్ జవాబిచ్చారు. బ్రహ్మపుత్ర ఉప నదులపై రిజర్వాయిర్లు నిర్మించటం, గట్లు బలియం చేయటం, అడవులు పెంచటం మున్నగు చర్యల ద్వారా బ్రహ్మపుత్ర వరదలను అరికట్టవచ్చని ఆయన అన్నారు.

కారు, ట్రక్కు ఢీ: ఇద్దరి దుర్మరణం

గౌహతి, సెప్టెంబరు 10: ఇక్కడకు 86 కి.మీ. దూరంలోని రాహ వద్ద ఒక కారు ఒక ట్రక్కును గుద్దుకొన్నది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు మరణించారు. మరో వ్యక్తి గాయాలు తగిలాయి.

పాట్నా, సెప్టెంబరు 10: వినోబా భావే 84 వ జన్మ దినోత్సవం సందర్భంగా శ్రీ జయప్రకాశ్ నారాయణ శ్రీ భావేకు శుభాకాంక్ష సందేశం పంపించారు.

రొడీషియాలో సైనిక చట్టం

సాలిస్‌బరి, సెప్టెంబరు 10: రొడీషియా ప్రధాని శ్రీ ఇయాన్ స్మిత్ దేశంలో ఒక పద్ధతి సైనిక చట్టాన్ని విధించారు.

జాతి యుద్ధ ప్రయత్నాన్ని బలియం చేసేందుకు తాము ఈ సైనిక చట్టాన్ని విధిస్తున్నట్లు ఆయన ప్రకటించారు. రొడీషియా ప్రజలకు అత్యంత ప్రమాదకరమైన పరిస్థితి ఎదురైనదని ఆయన అన్నారు.

రేడియో, టెలివిజన్ ద్వారా చేసిన ప్రసంగంలో శ్రీ స్మిత్ పొరుగు దేశాలైన జాంబియా, మొజాంబీక్ నుండి రంగు జాతులకు చెందిన జాతీయ గెరిల్లా దళాల వారు రొడీషియాపై దాడులు జరుపుతున్నారని, వీరు శిక్ష తప్పించుకోజాలరన్నారు. ఈ రెండు దేశాలలోను ఆఫ్రికన్లే అధికారంలో వున్నారు.

రాయలసీమకు ఉపముఖ్యమంత్రి: ఆంధ్ర నాయకుల డిమాండ్

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 10: రాష్ట్ర మంత్రివర్గంలో ఉప ముఖ్యమంత్రి పదవిని పునరుద్ధరించాలని, గత 14 ఏండ్లుగా రాయలసీమ వారికి ముఖ్యమంత్రి పదవి లేదు గనుక ఆ ప్రాంతానికి చెందుకుంటున్న కులాలకు వైదిక ఎవరో ఒక మంత్రికి అవకాశమివ్వాలని, ఆంధ్ర నాయకులు కొందరు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది.

ఇందుకు ముఖ్యమంత్రి దా: చెన్నారెడ్డి శ్రీమతి ఇందిరాగాంధి అంగీకరించి నూతన పి. సి. సి. ఏర్పాటుతో పాటు ప్రకటిస్తారేమో చూడవలసి వుంది.

ఆంధ్రప్రదేశ్ నూతన పి. సి. సి. (ఐ) త్వరలో ఏర్పాటు చేయబడుతుందని ఇందిరా కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ బూటా సింగ్ చెప్పారు.

పి. సి. సి. (ఐ) ఏర్పాటుపై రాష్ట్రనాయకులు పంపిన కొన్ని ప్రతిపాదనలను కేంద్ర పార్టీ నాయకులు పరిశీలిస్తున్నారని ఆయన చెప్పారు.

పి. సి. సి. (ఐ) అధ్యక్ష పదవికి శ్రీరాఘవదానుపేరు గాక మరొకరిపేరు సూచించమని శ్రీమతిగాంధి దా: చెన్నారెడ్డిని కోరారని శ్రీ రాఘవదాసు అధ్యక్షత్వాన్ని వ్యతిరేకించడానికి ప్రత్యేకత్వాన్ని తమకేమీ కారణము లేదని, అయితే శ్రీ రాఘవదాసు వెనుక బడిన తరగతికి చెందినవారు కాదని ఆంధ్ర కాంగ్రెసు వాదులు ఫిర్యాదు చేశారని శ్రీమతి గాంధి దా: చెన్నారెడ్డికి చెప్పినట్లు తెలుస్తోంది. ఆంధ్రప్రాంతమునుండి వెనుకబడిన తరగతులకు లేదా అల్పసంఖ్యాక వర్గాలకు చెందిన ఒకరి పేరును పి. సి. సి. (ఐ) అధ్యక్ష పదవికి సూచించ వలసిందిగా ఆమె శ్రీ పి. వి. నరసింహారావును కూడా అడిగినట్లు, అధ్యక్షుడు దా: చెన్నారెడ్డికి అపారమైన అనుభవమున్నదనీ, ఆంధ్ర నాయకులు కొందరు డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ సందర్భంగా శ్రీ పి. వి. నరసింహారావు కొందరు మంత్రులతో యితర కాంగ్రెసు నాయకులతో సంప్రతింపులు జరిపారు. అధ్యక్ష పదవి చేపట్టడానికి సుముఖంగా వున్నారని తెలుస్తున్నది.

శ్రీ నరసింహారావు నేడు హైదరాబాద్‌కు వెళ్ళి, సోమవారంతిరిగి యిక్కడకు వస్తారు.

ముఖ్యమంత్రి దా: చెన్నారెడ్డి, శ్రీ పి.వి. నరసింహారావు ఆమోదయోగ్యమైన వ్యక్తిని పి. సి. సి. (ఐ) అధ్యక్షులుగా శ్రీమతి గాంధి నియమిస్తారని ప్రస్తుత మూడవ అని బట్టి తెలుస్తున్నది.

గంగానది వరద ప్రమాదం తూర్పు రాష్ట్రాలకు ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: తూర్పు ఉత్తరప్రదేశ్, బీహార్‌లోని మధ్య కాల ప్రాంతాలలో భీభత్సాన్ని సృష్టించిన గంగానది వరద జలాలు యిప్పుడు పశ్చిమ బెంగాల్‌లోని మాల్దా, ముర్షిదాబాద్ జిల్లాలను ఆక్రమించుకోవటానికి పరవళ్ళు త్రొక్కుతూ పరుగులు తీస్తున్నాయి.

ఢిల్లీలో యమునానది నీటి మట్టం ప్రమాదస్థాయికన్న తగ్గినా జాగ్రత్త డేంజర్ లెవెల్ కన్న నదులు మహా పొంగి తుండటంవల్ల పశ్చిమ ఢిల్లీ కాలనీలలోని 40 వేలమంది పరుగులు ప్రమాద హెచ్చరికలు చేయబడ్డాయి. ఢిల్లీనా ఉత్తర ఢిల్లీలోని వరద పరిస్థితి కొంత మెరుగైంది.

మథుర—అలహాబాద్ మధ్య గల ప్రాంతంలో కూడ వరద పరిస్థితి మెరుగైంది. గంగ, యమునల నీటి మట్టం తగ్గుముఖంపట్టినా తూర్పు ఉత్తర ప్రదేశ్‌లో పరిస్థితి యింకా క్లిష్టంగానే వుంది.

అలహాబాద్‌లోని కొన్ని ప్రాంతాలలోనూ, జల పరివేష్టితమైన కొన్ని గ్రామాలలోనూ డయేరియా, మలేరియావంటి అంటు వ్యాధులు తల ఎత్తాయని వార్తలందాయి.

మొగల్‌సరాయికి ఎగువనగల ప్రాంతాలలో వరద పరిస్థితి మెరుగుకావటంతో తూర్పు, ఉత్తర భారతల మధ్య అనేక రైళ్ళు రాకపోకలు తిరిగి ప్రారంభమైనాయి. రాజధాని ఎక్స్‌ప్రెస్, మరికొన్ని ఎక్స్‌ప్రెస్‌లు ప్రయాణాలు యింకా ప్రారంభం కాలేదు.

భారత్ - రష్యా మైత్రి రాజకీయ నాయకుల అదృష్టాలపై ఆధారపడి లేదు: వాజ్‌పేయి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: భారత్—రష్యా మైత్రి ఆ యా దేశాలలోని రాజకీయ నాయకుల, లేక రాబోయే పార్టీల అదృష్ట దురదృష్టాలపై ఆధారపడ లేదనీ, కొన్ని సిద్ధాంతాల ప్రాతిపదికపై నెలకొని పెంపొందిన ఈ మైత్రి అన్ని దేశాలవారికీ నిజానికి ఆదర్శప్రాయమైనదనీ విదేశాంగమంత్రి శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి అన్నారు.

తమ రష్యా పర్యటన సందర్భంగా టాస్ వార్తాసంస్థకు యిచ్చిన ఒక యింటర్వ్యూలో శ్రీ వాజ్‌పేయి ఈ మైత్రిని చూచి ఎవరూ భయపడనవసరంలేదని అన్నారు.

'ఒక దేశం వైశాల్యంతోనూ, బలంతోనూ పెద్దది కావచ్చు. మరొకటి చిన్నది కావచ్చు. అయినా ఈ రెండు దేశాలమధ్యా కాలపరీక్షకు, మార్పులకూ తట్టుకొని నిలవగల స్నేహం పెంపొందవచ్చని భారత్—రష్యా సంబంధాలు రుజువుచేశాయి. భారత్—రష్యాలు కుదురుకున్న శాంతి, స్నేహం, సహకారాల సంధి శాంతియుత సహజీవనంలో ఉభయ దేశాలకు గల విశ్వాసాన్ని పునరుద్ఘాటించింది. ఈ సంధి నేను ప్రతిపక్షంలో వుండగా 1971లో జరిగింది. ప్రతిపక్షంలోవున్నా నేను ఈ సంధి ఎడల పూర్వం ప్రకటించాను. సమర్థించాను. ఉభయ దేశాలూ ఒండొరుల స్వాతంత్ర్యాన్ని మన్నించగలవనీ, ఒండొరుల అంతరంగిక వ్యవహారాలలో జోక్యం కలిగించుకోబోవనీ, ఉభయ దేశాల సార్వభౌమత్వాధికారాలనూ, ప్రాదేశిక సమైక్యతనూ ఒండొరులు గౌరవించటం జరుగుతుందనీ ఆ మైత్రి సంధిలో పేర్కొనబడటమే అందుకుకారణం' అని శ్రీవాజ్‌పేయీఅన్నారు.

తమ సోవియట్ పర్యటన సందర్భంగా ఈ విశ్వాసాలు, విలువలు పునరుద్ఘాటించ బడగలవనే విషయంలో తమ కెలాంటి అనుమానంలేదని ఆయన అన్నారు.

సమష్టి కుటుంబం ఆదాయాన్ని ఎన్నికల ఖర్చుకు వాడుకోలేదు: వెంగళరావు సాక్ష్యం

బొంబాయి, సెప్టెంబరు 10: తాము పార్టీమెంటుకు కాని, రాష్ట్ర శాసనసభకు గాని పోటీ చేసినప్పుడు తమ సమష్టి కుటుంబపు ఆదాయాన్ని ఎన్నికల ఖర్చు నిమిత్తం ఎన్నడూ వాడుకోలేదని ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు విచారణ కమిషన్ ముందు సాక్ష్యం ఇస్తూ చెప్పారు.

ఆరోపణల పట్టికపై సంతకాలు చేసిన వారి తరపు న్యాయవాది శ్రీ శివరామశాస్త్రి క్రాస్ పరీక్ష సందర్భంగా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ వెంగళరావు తాము 1962, 67, 72, 77 ఎన్నికలలో పోటీ చేశామని, అయితే సమష్టి కుటుంబపు ఆదాయం నుండి ఒక్క పైసానైనా ఆ ఎన్నికలలో ఖర్చు పెట్టలేదని చెప్పారు.

తాము ఎన్నికలలో పోటీ చేసినప్పుడల్లా ఆయా నియోజకవర్గాల ప్రజలే ఎన్నికల ప్రచారానికి డబ్బులు వసూలు చేసేవారని శ్రీ వెంగళరావు చెప్పుకొచ్చారు.

అధికారం, ఆస్తి, నిధుల దుర్వినియోగం సందర్భంగాను, మంత్రిగా పని చేసిన సమయాల్లో ఆదాయానికి మించిన ఆస్తి సంపాదించారన్న ఆరోపణ విషయంలో జరిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ వెంగళరావు తాము 1962, 67, 72, 77 ఎన్నికలలో పోటీ చేసినప్పుడు తమ ఆదాయం యావత్తూ వ్యవసాయం నుండి మాత్రమే అభించేదని, ఆదాయంపై పన్ను నిమిత్తం అవసరం లేదని శ్రీ రావు సమాధానమిచ్చారు. (నీరూ అయిన వ్యవసాయోత్పత్తులకు రసీదులు వున్నాయా అని ప్రశ్నించగా, శ్రీ రావు తమ వద్ద ఎలాంటి రసీదులు లేవని సమాధానమిచ్చారు.

ఆదాయపు పన్ను అధికారుల నుండి మీకు నోటీసు అందలేదా అని శ్రీ శివరావు శాస్త్రి ప్రశ్నించగా, న్యాయమూర్తి శ్రీ నిమద్‌లాల్ ఆ ప్రశ్నకు అభ్యంతరం చెప్పారు. కేవలం నోటీసు అందినంతమాత్రాన సాక్షి తప్పు చేశారని అనటానికి వీలులేదని, నేరానికి శిక్ష విధించబడినప్పుడు మాత్రమే దానికి విలువ వుంటుందని న్యాయమూర్తి అన్నారు.

పార్టీ స్థాయిలో కాంగ్రెస్‌ల సమైక్యతను ఇందిర వ్యతిరేకించడానికి కారణాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: సమీప భవిష్యత్తులో ఉభయ కాంగ్రెసుల సమైక్యతా సాధ్యం కాకపోవచ్చనే అభిప్రాయం ఏర్పడింది. పార్టీ స్థాయిలో ఇటీవల జరిగిన రాజీయంగా తమను అణచి వేయడానికి తమ శక్తికొద్దీ ప్రయత్నించిన శ్రీ సవాన్, శ్రీ బ్రహ్మానందరెడ్డిలాంటి సీనియర్ నాయకులు పార్టీలోకి వస్తారన్న శ్రీమతి ఇందిరా గాంధి భయమే ఇందుకు కారణం అని కూడా తెలుస్తోంది.

అమెకున్న ఈ భయం కారణంగానే రెండు కాంగ్రెస్‌లలోని మెజారిటీ నాయకులు కాంగ్రెసుల సమైక్యతకై చేసిన ప్రయత్నాలు ముందుకు సాగలేదని కూడా చెప్పవచ్చు.

అయితే సమైక్యతా చర్చలలో పాల్గొన్న వారు (శ్రీ చవాన్, శ్రీ బ్రహ్మానందరెడ్డి సమైక్య పార్టీలో చేరి శ్రీమతి గాంధి నాయకత్వాన్ని అంగీకరించడంకన్నా బయట ఉండటానికే ఇష్టపడతారని, వారి అంచనాలను అమె నమ్మలేకపోతున్నారు. ఒకవేళ సమైక్యతకు రెండు కాంగ్రెస్‌లూ నిశ్చయించినప్పుడు అధిక సంఖ్యాకుల నిర్ణయానికి వా రిద్దరూ తల ఒగ్గి, వా రి ద్దరూ సమైక్య కాంగ్రెస్ చేరినా చేరవచ్చునని, అలా వారు చేరితే పార్టీ విభజ నిర్ణయాలుచేసే పార్లమెంటరీ బోర్డు కార్యవర్గంలోకి వారిని చేర్చుకోవాలా వద్దా అనేది తమకు ఒక సమస్య కాగలదని శ్రీమతి గాంధి సందేహిస్తున్నట్లు, కనిపిస్తోంది.

అలా వారిని ఆ ఉన్నత పార్టీ పాలకులలోకి తీసుకుంటే, ఇంతవాలంగా తిరుగులేని నాయకత్వం చలాయిస్తున్న తమను వారు అదుపు చేయ యత్నించే అవకాశం కల్పించినట్లు కాగలదని, పోని తీసుకోకుండా వదిలేస్తే పార్టీలో అంతర్భూత చెందినవారంతా వారి చుట్టూ చేరవచ్చునని అమె సందేహిస్తున్నట్లు కనబడుతోంది.

అసలు విషయం ఏమంటే, ఇప్పుడు కూడా స్వార్థపరుల మాటా ఆమెను తమ గుప్పిట్లో ఉంచుకోడం చూచి అనేకమంది నాయకులు కొందరు ఇందిరా కాంగ్రెస్‌లో లేకపోలేదు. అయితే పార్టీ కార్యకర్తలను అమెకు వ్యతిరేకంగా కూడగట్టుకు రాగల రాజకీయ వ్యక్తిత్వంగాని, ఎత్తులు జిత్తులు వేసే సామర్థ్యంగాని వారెవరికీ లేవు. శ్రీ సవాన్, శ్రీ బ్రహ్మానందరెడ్డి అలాంటి వారు కారు. వారికి ఆ సామర్థ్యం బాగా ఉంది. అందుకనే పార్టీ స్థాయిలో సమైక్యత కన్నా, తన నాయకత్వానికి ప్రమాదం తెచ్చి పెట్టకుండున్న వారినే వ్యక్తిగతంగా పార్టీలో చేర్చుకోడం మంచిదని శ్రీమతి గాంధి భావిస్తున్నారు.

పార్టీ స్థాయిలో సమైక్యత కోసేనాటికి మాత్రం సమైక్య కాంగ్రెస్ మాత్రమే జనతాపార్టీకి ప్రత్యామ్నాయం కాగలదని వారి నమ్మకం. సమీప భవిష్యత్తులో కాకపోయినా, వచ్చే సాధారణ ఎన్నికలనాటికైనా జనతాపార్టీ చిన్నాభిన్నమైపోవడం కాగలదని ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీలు కలిసి రాష్ట్రాలలో జరుగనున్న పంచాయితీ, మునిసిపల్ ఎన్నికలలో జనతాతో గట్టిగా పోటీ చేయడం అవసరమని భావిస్తున్నారు.

అయితే శ్రీమతి గాంధి రాజకీయ ప్రయోజనాలకు కాంగ్రెస్‌ల సమైక్యత ఆటంకం కాబోదని, శ్రీ చవాన్, శ్రీ బ్రహ్మానందరెడ్డి సమైక్య కాంగ్రెస్‌లో చేరి లోపలినుండి ఆమె నాయకత్వానికి ఎసరుపెట్టే ప్రమాదం లేదనికాని వారు ఆమెను బస్సింపజేకపోలేన్నారు.

పరీక్షలకు రుసుం: గడువు పొడిగింపు

వరంగల్లు, సెప్టెంబరు 10: కాకతీయ విశ్వవిద్యాలయం అక్టోబరులో నిర్వహించే బి. ఏ., బి.ఎస్.సి., బి.కాం. (ఏడాది వారి పరీక్షలు) పరీక్షలకు (పాత నిబంధనలు) ఆలస్య రుసుం రు. 5లతోపాటు దరఖాస్తు పారాలు ఈనెల 14 లోగా చేరాలని పరీక్షల విభాగం కంట్రోలరు ప్రకటిస్తున్నారు.

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

22-9-78 సంచిక

అట్టమీది బొమ్మ

శ్యామలీ

కథలు:

ఏడవకు ఏడవకు వెర్రినాగన్నా! — ఓలేటి శ్రీనివాసబాబు

హద్దుమీరి నడచువారు — ఎస్. సి. హెచ్. శ్రీనివాస వెంకటాచార్య

ఇరుకు — అన్నపూర్ణ

సీరియల్స్:

రాగద్వేషాలు.... — శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలాప్రసాద్

మోహనరూప.... — శ్రీమతి మాదిరెడ్డి సులోచన

వ్యాసాలు; శీర్షికలు

ధర్మవధంలో..ప్రకృతిప్రభావం సైన్స్‌సరదాలు.... ప్రదక్షిణాలు చేసే పాము; లోకం పోకడ; డాక్టరు సలహాలు; సినిమా; ఫొలాక్షుని డైరీ; హైదరాబాద్ నోట్ బుక్; ఎనామన్నడ్.

వ్యవసాయోత్పత్తుల మద్దతు ధరల పెంపునకు పి. సి. సి. విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10: వ్యవసాయ ఉత్పత్తులకు మద్దతు ధరను పెంచాలనీ, పంటల బీమా పథకాన్ని వెంటనే ప్రవేశపెట్టాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘ కార్యవర్గం తీర్మానించింది.

రాష్ట్ర కాంగ్రెసు సంఘ కార్యవర్గ సమావేశం నిన్న ఇక్కడ గాంధి భవనంలో కాంగ్రెసు సంఘ అధ్యక్షులు, పార్లమెంటు సభ్యులు శ్రీ పి. వి. రంగారావు రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశ తీర్మానాలను శ్రీ రెడ్డి నేడు పత్రికా ప్రతినిధులు సమావేశంలో విడుదల చేశారు.

ఎరువులు, క్రిమిసంహారక మందులు, ఉత్తమమైన విత్తనాలు, వ్యవసాయ పరికరాలు తక్కువధరకు ఇవ్వాలనీ, వీటిపన్ను, విద్యుత్ పన్నులను తగ్గించాలనీ, వ్యవసాయానికి ఉపయోగించే స్ప్రేయిల్, యంత్ర పరికరాల ఎత్తై అవన్నులు తగ్గించాలనీ, తక్కువ వడ్డీకి రుణాలను ఇవ్వాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ ఒక తీర్మానం ఆమోదింపబడింది.

భారత అహారసంస్థచే పంపిణీ చేయబడుతున్న గోధుమలకు క్వింటాలుకు రు. 26లు సబ్సిడీ ఇస్తుండగా, బియ్యంపై 67 పైసలు అదనంగా వసూలు చేయడం జరుగుతుందని పేర్కొంటూ, గోధుమలకు ఇచ్చేవిధంగానే బియ్యానికి కూడా సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తూ మరో తీర్మానాన్ని కార్యవర్గం ఆమోదించింది.

హైదరాబాదు నగరం శాంతికీ, మత సామరస్యానికి పేరుపొందింది. ఇటీవల కొన్ని సంఘ విద్రోహశక్తుల కారణంగా శాంతి భద్రతలకు ఆటంకం ఏర్పడడం శోచనీయమని, సంఘ వ్యతిరేకశక్తులను అణచి వేయడంలో రాష్ట్రప్రభుత్వం విఫలం కావడం దురదృష్టకరమని పేర్కొంటూ, ప్రజలకు వారి ఆస్తులకు భద్రతను చేకూర్చవలసిన అవసరాన్ని ప్రభుత్వం గుర్తించవలసిన అవసరం ఉన్నదని ఈ కార్యవర్గం అభిప్రాయపడింది.

ఇటీవల జరిగిన మతకల్లోలాల్లో నష్టపోయిన వారి కుటుంబాలకు కార్యవర్గం తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తంచేస్తూ వారికి అవసరమైన సహాయాన్ని కల్పించాలని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేసింది.

రాష్ట్రంలో ఏర్పడిన వరదలలో నష్టపడిన వారి పునరావాసానికి ఉదారంగా సహాయాన్ని అందజేయవలసిందిగా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలకు విజ్ఞప్తిచేస్తూ ఈ కార్యవర్గం తీర్మానించింది.

వ్యవసాయదారులు తమ పనులను తిరిగి ప్రారంభించుకోవడానికి వీలుగా వ్యవసాయ పరికరాలు అతి తక్కువ ధరలకు సమకూర్చ చేయాలనీ, ఉదారంగా రెమిషన్ ఇవ్వాలనీ, రుణాలు ఇవ్వాలనీ కార్యవర్గం కోరింది.

ఇళ్ళుపోయి దిక్కుతోచక ప్రజలకు ముఖ్యంగా హరిజనులు, ఇతర బలహీనవర్గాలవారికి ఇళ్లను పునర్నిర్మించుకోడానికి సహాయం చేయాలనికూడా ఈ సమావేశం కోరింది.

జంటనగరాలు, విశాఖ పట్టణాలలో జరిగిన అల్లర్లలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు సానుభూతిని వ్యక్తపరుస్తూ ఒక తీర్మానం ఆమోదింపబడింది.

అభ్యుదయ కార్యక్రమాలలో వైఫల్యం: రాష్ట్ర ప్రభుత్వంపై విజయభాస్కరరెడ్డి విమర్శ

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10: రాష్ట్రంలో అభ్యుదయ కార్యక్రమాల అమలులో ప్రస్తుత ప్రభుత్వం విఫలమైందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కె. విజయభాస్కరరెడ్డి తెలియజేశారు.

గాంధి భవనంలో నేటి ఉదయం పత్రికా సమావేశంలో మాట్లాడుతూ శ్రీ విజయభాస్కరరెడ్డి గత ప్రభుత్వం అమలుచేసినంత చిత్తశుద్ధిగా ప్రస్తుత ప్రభుత్వం అభ్యుదయ కార్యక్రమాలు అమలుచేయకపోవడమేగాక, ఆర్థికంగా ఈ ప్రభుత్వం ఏమీ ప్రగతిని సాధించలేకపోయిందని విమర్శించారు.

ఈ ప్రభుత్వం ప్రజలలో ఎటువంటి ప్రభావాన్ని వెయ్యలేకపోవడమేగాక కొన్ని అవాంఛనీయమైన కొత్త పరిణామాలను తలకువచ్చిందంటూ, నగరంలోని సభ్యమంతి ప్రాంతంలోనే కాలంలో గట్టి చర్యలు తీసుకోని ఉంటే 15 లోజలపాటు అక్కడ కర్ఫ్యూ కొనసాగే దురవస్థ పరిస్థితి ఉండేది కాదన్నారు. ఆ ప్రాంతంలో తమ పార్టీవారు పర్యటించి, శాంతి భద్రతలను నెలకొల్పేందుకు ప్రజలకు సహకరించాలని శ్రీ రెడ్డి పేర్కొన్నారు.

అభ్యుదయకాంగ్రెస్‌ల విలీనాన్నిగూర్చి ప్రస్తావిస్తూ, అఖిలభారత కాంగ్రెస్ సంఘం చేసిన తీర్మానాన్ని తాము అనుసరించదలిచామనీ, ఈ విషయంలో కొత్త ఆలోచన ఏమీలేదనీ కాంగ్రెస్ అధ్యక్షులు అన్నారు.

ఉభయకాంగ్రెస్‌ల విలీనం విషయంలో గందరగోళ పరిస్థితి ఉంది కదా అని ప్రశ్నించగా "మాకు ఎటువంటి అయోమయం పరిస్థితీలేదు. మాది అసలైన కాంగ్రెస్. అసలైనవారి ఇందిరా కాంగ్రెస్. మా కాంగ్రెస్ లేకలభ్యుదయానికి ప్రధానపాత్రను నిర్వహించనలసిన పార్టీ" శ్రీ విజయభాస్కరరెడ్డి అన్నారు.

గత ఎన్నికల్లో ఆ కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ వచ్చిందికదా అనగా, ఒకవ్యక్తిపైన లేదా కొందరు వ్యక్తులపైన సానుభూతితో వేసిన వోట్లవల్ల ఆపార్టీ గెలిచింది అయిన సమాధానమిచ్చారు.

కాంగ్రెస్‌లోని అధిక సంఖ్యాకులు తమదే అసలైన కాంగ్రెస్ అనినమ్ముతూ ఈపార్టీని పటిష్టం చేయవలసిన అవసరం ఉందన్న నమ్మకంలో ఉన్నారనీ, కనుక ఈ పార్టీని గ్రామస్థాయినుంచి పటిష్టంగా పునర్నిర్మాణం చేయబోతున్నామనీ శ్రీ రెడ్డి చెబుతూ పార్టీ విధానాలకు కట్టుబడి ఉండేవాళ్ళనే ఇకమీదట జాగ్రత్తగా ఎంపికచేయడం జరుగుతుందని చెప్పారు.

పోయిన్న చైతన్యవంతులుగాచేసే కార్యక్రమం చేపట్టనున్నామని శ్రీ రెడ్డి తెలుపుతూ ఇదివరకటివరకు ప్రజల్లో వ్యక్తి ఆరాధన ఎన్నికల్లో ప్రతిబింబించేదనీ, పార్టీ విధానాలు నిబంధనలు ఉండేవికావనీ అన్నారు. ఇకముందైనా ఈ దోరణినుంచి ప్రజలను తప్పించి పార్టీ విధానాలు, కార్యక్రమాలపై నిజాయితీని కేంద్రీకృతం చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమని శ్రీ రెడ్డి వివరించారు.

సరిహద్దు తగాదాపై స్వామి ప్రకటనలు: ప్రధాని తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న జనతాపార్టీ ఎం. పి. శ్రీ సుబ్రహ్మణ్యస్వామి భారత్—చైనా సరిహద్దు తగాదాపై చేసిన ప్రకటనలను విన్న లుక్కడ జరిగిన కేంద్రమంత్రుల సమావేశంలో తీవ్రంగావిమర్శించినట్లు తెలుస్తోంది.

తాను ఒక జాతీయవాది అభిప్రాయాన్ని కల్పించేందుకు శ్రీ స్వామి ప్రయత్నించారని, తనకు తన భార్యకు మాత్రమే అభిమానాన్ని ఆయన కలగాలని శ్రీ వాజ్‌పేయి చెప్పినట్లు తెలుస్తోంది.

శ్రీ స్వామి ప్రకటనలు ప్రధానికూడా తీవ్రంగా విమర్శించినట్లు తెలుస్తోంది.

పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ, అంతర్జాతీయ ప్రాముఖ్యతగల సరిహద్దు సమస్యపై వ్యక్తిగతంగా ఎవ్వరూ ప్రమేయం పెట్టుకోవడం మంచిదికాదని అన్నారు. ఏర్పడుతాయని అన్నారు. పార్టీలకు జాతీయ సమస్యలపై జాగ్రత్తగా వ్యవహరించడం మంచిదన్నారు.

జనతా ప్రభుత్వాలపై పార్టీ ఆధిపత్యానికి కృషి: రబీ

భువనేశ్వర్, సెప్టెంబరు 10: జనతాపార్టీ సభ్యులకు పార్టీలోను, బయటా కూడా వ్యతిరేకాభిప్రాయాన్ని వెల్లడించే నిర్బంధమైన హక్కు వుండాలని, క్రమశిక్షణ పేరిట అలాంటి హక్కు లేకుండా చేస్తే అది నియంతృత్వానికి దారి తీయగలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ రబీరాయ్ పత్రికలవారితో అన్నారు.

పార్టీ సభ్యులు జనతా ప్రభుత్వాలపై పార్టీకి ఆధిపత్యాన్ని సాధించాలని అయన కోరారు. గతంలో కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ, శ్రీ బాబూజగ్, శ్రీమతి ఇందిరాగాంధి నియంతృత్వానికి లోనైపోయారని, జనతాపార్టీలో తాము, తమ సహచరులు అలా చేయబడి లేదని, కాంగ్రెసు చేసిన తప్పులు జనతాపార్టీ అలాగే చేయరాదని అయన అన్నారు.

మంత్రిమండలి నుండి శ్ర

దక్షిణ మధ్య రైల్వే

టెండరు నోటీసు No. BKC/21/1978

ఈ క్రింది పనిని చేయుటకు సంబంధించి సీలువేసిన విడివిడి టెండర్లు యీ క్రింది సంతకందారునిచే తేది 26—9—78 నాడు మ. 3 గం.లవరకు కోరబడుచున్నవి.

వ. నెం.	పని వివరం	పని సుమారు	ధరావత్తు సొమ్ము
1.	భద్రాచలం—మణుగురు క్రొత్త బ్రాడ్‌గేజి లైను నిర్మాణం		
	చిన్నతరహా పనులు మరియు సామగ్రి సప్లయి చేయుటకై వార్షిక కాంట్రాక్టు :		
1.	భద్రాచలం నుండి క్రొత్త ఎలైన్‌మెంట్ మీద చైనేజి 27000 (కి.మీ. 27 వరకు) (భద్రాచలం రోడ్డు స్టేషన్ చేరి)	రూ. 250000	6250
2.	చెయినేజి 27000 ఎం. (కి.మీ. 27) నుండి క్రొత్త ఎలైన్‌మెంట్ మీద 51000 ఎం. (కి.మీ. 51) వరకు (ఉద్దేశించబడిన మణుగూరు స్టేషన్‌చేరి)	250000	6250

నిర్ణీత టెండరు పత్రములు యీ క్రింది సంతకందారుని కార్యాలయమునందు ప్రతి టెండరు పత్రమునకు రు. 10 లను చెల్లించి స్వయంగా తేది 25—9—78 నాడు సా. 5 గం.ల వరకును, లేదా రు. 15 లను చీఫ్ క్యాషియర్ దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్ వారికి, డివిజనల్ క్యాషియర్ (పే) దక్షిణమధ్య రైల్వే, సికింద్రాబాద్, గుంతకల్, విజయవాడ, మరియు హుబ్లీ వారికి గాని, లేదా దక్షిణమధ్య రైల్వే మీద గల ఏ స్టేషన్‌మాస్టరునకైనా చెల్లించి పొందిన రసీదును దాఖలు పర్చి టెండరు పత్రములు జారీ చేయవలసిందని కోరు అభ్యర్థనకు జతపర్చి పంపి పొందవచ్చును.

సరాసరి యీ కార్యాలయమునకు చేరు టెండర్లు అంగీకరింపబడవు. ఆలస్యమ్ము వాసను యివ్వబడదు.

టెండర్లు తేది 26—9—1978 నాడు మ. 3.30 గం.లకు తెరువబడును.

డివిజనల్ ఇంజినీరు (కన్‌స్ట్రక్షన్)
భద్రాచలం రోడ్డు.

PUB 204/78-79

బొంబాయి జైలులో విల్లా భార్య

బొంబాయి, సెప్టెంబర్ 9: విల్లా భార్యగా చెప్పబడుతున్న మహీపాగర్ అనే 21 సంవత్సరాల గుజరాతీ యువతి ప్రస్తుతం ఇక్కడ ఆర్థర్‌రోడ్ జైలులో ఉన్నది. అపహరించిన సొత్తును తీసుకొన్నందుకు ఐ. పి. సి. 411 సెక్షన్ క్రింద ఆమెపై అభియోగం మోపబడింది.

పొరిబందరు శిబిరంవద్ద మహీపతి, విల్లాకోసం తగాదాలు ఏర్పడింది. అంతకుముందు విల్లా సహకారులయిన హీరేంద్రసింగ్‌తో మహీపతి స్నేహం చేసింది. 1975 లో మహీ విల్లాను పారిపోయిందని పోలీసులు చెప్పారు.

కడపటి సెప్టెంబర్‌లో విల్లా దాసీ కైలాసాంచి తప్పించుకొని పోంజా తరువాత మహీ అతడిని రహస్య స్థావరంలో కలుసుకొనేది. విల్లా మహీపతి పాతికలంగాక కల్యాణ్‌కు తీసుకొనిపోయి అమెను అక్కడ వివాహం చేసుకున్నాడట.

బొంబాయి సి. బి. ఐ. వారిమంచి తప్పించుకోవాలని విల్లా మహీలో సహ సంబంధం పెట్టాలని అహ్మదాబాద్‌లో మకాం పెట్టాడు. అక్కడకూడా కార్లు పెద్దగా అమ్ము అమాయకులను వంచించే వ్యాపారాన్ని కొనసాగించాడు.

ధరేసు ప్రాంతంలో విల్లాను బొంబాయి పోలీసులు అతన్ను చేసిన సమయంలోనే మధ్యాహ్నంలో పోలీసులు మహీపతి అతన్ను కోరారు. విల్లా కుల్, దొంగిలించిన ఆభరణాలు, ఇతర వస్తువులు అమె దగ్గర దొరికాయి.

విల్లాపై రెండు హత్యానేరాలు, 16 దొంగతనం నేరాలు, అక్రమ టాక్సీ అపహరణ కేసులు వున్నాయి.

హరిజనుల ఆర్థిక, సాంఘిక అభివృద్ధికి శాసనసభ్యుల సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబర్ 10: హరిజనులు, వెనుకబడిన తరగతులవారి సంక్షేమానికి వివిధ రంగాలలో ప్రభుత్వం అనేక అవకాశాలు కల్పించాలని వేటి సాయంత్రం శాసనసభలో పలువురు సభ్యులు సాంఘిక సంక్షేమం, గిరిజన సంక్షేమం, యాంత్రిక శాఖల పద్దులపై మాట్లాడుతూ వెల్లడించారు.

ఉపాధ్యక్షులు శ్రీ కె. ప్రభాకరరెడ్డి అధ్యక్ష స్థానంలో ఉన్నారు.

శ్రీ ఎ. రాజారాం (ఇం. కాం.):—హరిజనులు, ఇతర వెనుకబడిన తరగతులవారి ఆర్థిక సహాయం చేయడమేగాక సాంఘిక అభివృద్ధి తీసుకురావాలన్నారు. వీరిలోని మూడ నమ్మకాలు ప్రచార సాధనాల ద్వారా తొలగించాలన్నారు.

శ్రీమతి డి. ఇందిర (జ) అరకులోయలోని బుద్రా గుహలను యాత్రికేంద్రంగా అభివృద్ధి చేయాలన్నారు. వృత్తి శిక్షణాకేంద్రాలలో టెలివిజన్‌వంటి ఆధునిక పరికరాలలో మహిళలకు శిక్షణ కల్పించాలని, జిల్లా కేంద్ర మహిళా పాలిటెక్నిక్ కళాశాలను నెలకొల్పాలని కోరారు.

శ్రీ అల్వర్‌దాస్ (ఇం. కాం.):— మహిళలు బానిసతరంనుండి విముక్తి పొందేందుకు ఆర్థిక స్వాతంత్ర్యం కావాలన్నారు.

శ్రీ సి. రాజ నరసింహ (ఇం. కాం.):—హరిజన సంక్షేమానికి రు. 75 కోట్లు, వెనుకబడిన తరగతుల సంక్షేమానికి రు. 25 కోట్లు కేటాయిస్తే న్యాయం చేకూరేదన్నారు. హరిజనులలోని 36తెగలవారు ఉన్నారని, అందులో అట్టడుగున ఉన్నవారిని గుర్తించి వారికి ముందుగా సహాయం చేయడానికి వీలుగా ఒకసంస్థాన్ని ఏర్పాటు చేయాలన్నారు.

శ్రీ బి. మచ్చేంద్రరావు (జ):—హరిజనుల పిల్లలకు విద్యా సంస్థలలో ప్రవేశ రుసుము, ప్రత్యేక రుసుము లేకుండా చేర్చుకోవాలన్నారు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం (మా. క.):—గ్రామ ప్రాంతాలలోని పేద వర్గాలస్త్రీలకు కావలసింది ఏమిటనేది ప్రభుత్వం బొత్తిగా ఆలోచించలేదని ఆరోపించారు. వ్యవసాయ కూలీల పిల్లలకు రోజూ మధ్యాహ్నం పాలు సేరు పాలు సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రసవించిన స్త్రీలకు మందులు, పౌష్టికాహారం ప్రభుత్వం కల్పించాలనికోరారు. పతిత అయిన స్త్రీ మాత్రమే నేటి సమాజంలోని స్త్రీ అనడం సహించరానిదన్నారు. స్త్రీని వ్యాపార వస్తువుగా ఉపయోగించరాదన్నారు.

శ్రీ పైడి శ్రీరామమూర్తి (ఇం. కాం.) ఆశ్రమ పాటశాలకు శాశ్వత భవనాలు నిర్మించాలన్నారు. గిరిజన కార్పొరేషన్‌లో అవినీతి ఎక్కువగా ఉందని, దానిని ఈ మంత్రిగారైనా నిర్మూలించగలరన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

శ్రీ ఆర్. ఎం. మనోహర్ (ఇం. కాం.):—హరిజనుల సమస్యలు పరిష్కారం కావడం లేదని, ప్రభుత్వం అధికారులు హరిజనోద్ధరణకు పునరంకితం కావాలన్నారు.

శ్రీ ఆర్మూగం (జ):—గ్రామాలలో విద్యుత్ ఉన్న హరిజనవాడలకు విద్యుత్ ఇవ్వడం లేదన్నారు. హరిజనులకు బాంబులలో రుణాలు ఇవ్వడం లేదన్నారు.

శ్రీ జి. తిమ్మారెడ్డి (ఇం) ఇళ్ళ స్థలాలు కేటాయించినవారిలో 5 శాతం మంది కూడా ఇళ్ళను నిర్మించుకోలేదన్నారు. ప్రభుత్వం ఫ్యాక్టరీలలో ఇళ్ళ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు.

శ్రీ సి. నారాయణ (ఇం. కాం.) హరిజనులకు న్యాయం చేకూరాలంటే పోలీసు అధికారుల్లో సగం స్థానాలు హరిజనులకు ఇవ్వాలన్నారు. మంత్రివర్గంలో హరిజనులకు హెచ్చు స్థానాలు ఉన్నప్పుడే న్యాయం కూర్చినట్లు కాగలదన్నారు.

శ్రీ ఎం. శ్రీనివాసరావు (ఇం. కాం.):—ఒక్కొక్క మహిళా మండలికి రు. 500 లు ఆర్థిక సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీమతి రుక్మిణిదేవి (జ):—ఉన్నత పాటశాల ఉన్నచోట ఒక హాస్టల్ వెలకొల్పడం అవసరమన్నారు. 24 గంటలూ హాస్టళ్ళలో వార్డెన్‌లు ఉంతిలా చూడాలని కోరారు. తాలూకా కేంద్రాలలో వృద్ధుల కొరకు గృహాలను నిర్మించాలన్నారు. స్త్రీ సంక్షేమశాఖ స్త్రీ సంక్షేమశాఖగా తయారైందన్నారు. మహిళా కార్పొరేషన్ ఏమి కార్యక్రమాలు నిర్వహిస్తుందో తెలియడం లేదన్నారు.

శ్రీ బి. నిరంజనరావు (జ) వృద్ధాప్య పెన్షన్లు అందరికీ రు. 30 లు ఇవ్వాలని కోరారు.

శ్రీయుతులు ఆంజాజీ (ఇం. కాం.) తిరుమలయ్య (ఇం. కాం.): ఎస్. ఎస్. ఎస్. రెడ్డి (జ), శివలాల్ (ఇం. కాం.), కె. వినుబ్బారెడ్డి (ఇం. కాం.), సైదయ్య (ఇం. కాం.), ఎం. ఎర్రయ్యరెడ్డి (సూ. క.), సి. రామచంద్రారెడ్డి (ఇం. కాం.), జయరాములు (ఇం. కాం.), సి. ఎర్రయ్య (ఇం), కె. ఎస్. భుక్త (ఇం. కాం.) కె. నరసింహారెడ్డి (ఇం.కాం.) కూడా చర్చలో పాల్గొన్నారు.

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు బుక్‌లెట్‌పై పంపించుటకు ఏజంట్లు కావలెను. కమీషన్ 40%.

N. S. SUBRAMANIAN
9, South usman Road, T.Nagar,
Madras. 600017

HEADACHE, BODY-ACHE
COLD, TOOTHACHE
తలనొప్పి, ఒళ్ళనొప్పులు
జలుబు, పంటినొప్పులకు
PANJON ®
పన్‌జోన్ ®

తీసుకోండి...సత్వరనివారణ పొందండి
అన్నిమందులషాపులలోదొరకును.
పెద్దలకు రెండు మాత్రలు
పిల్లలకు సగం మాత్రలు
శ్రీసత్యసాయి ఎంటర్‌ప్రైజెస్
కుటుంబరావు వీధి
విజయవాడ-1.

బాంబే డైయింగ్ సన్నాహం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10: పాలిస్టర్ దారం తయారీకి ప్రధాన ముడి పదార్థమైన డి— మిథిల్ టెరిఫ్తలేట్ (డి. ఎం. టి.)ను ఉత్పత్తి చేయడానికి రు. 34 కోట్లతో కర్మాగారాన్ని స్థాపించడానికై కేంద్ర ప్రభుత్వానికి బాంబేడైయింగ్ కంపెనీ ఒక ప్రతిపాదన పంపినట్లు కంపెనీ రీజియనల్ సేల్స్ మేనేజర్ శ్రీ ఎస్. ఆర్. స్వామి తెలిపారు. ఈ ఫ్యాక్టరీలో సాలీనా 60 వేల టన్నుల డి. ఎం. టి. ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వం ఆమోదం తెలిపిన 30 మాసాలలో ఈ ఫ్యాక్టరీ ఉత్పత్తి ప్రారంభించి 55 వేల టన్నుల పాలిస్టర్ తయారీ మరి పదార్థాన్ని అందజేస్తుంది. దీనితో 177.6 కోట్ల మీటర్ల వస్త్రం తయారుఅవుతుంది.

ఇండోనేసియాలోని బాండుంగ్‌లోతమలో కలిసి పి. టి. స్టైల్‌స్టార్ ఇండస్ట్రీస్ అనే జపులిమిల్లును స్థాపించవలసినదిగా జకార్తాలోని కామన్వెల్త్ టెక్స్‌టైల్స్ సంస్థ బాంబే డైయింగ్ కంపెనీని కోరినట్లు కూడా శ్రీ స్వామి వెల్లడించారు. ఈ మిల్లు 1980 ప్రారంభంతో ఉత్పత్తి ప్రారంభిస్తుంది. వీనిలో బాంబే డైయింగ్ కంపెనీకి సాంకేతిక, ఆర్థిక సహకారాలు ఉంటాయి.

ఈ ఏడాది తమ కంపెనీ నిర్వహించిన పాటీలను వివరిస్తూ, రు. 25 లక్షలు విలువగల 21 వేల బహుమతులను యిస్తున్నట్లు చెప్పారు. ఈ పాటీలను గత ఫిబ్రవరి 15 నుంచి మే 15 వరకు నిర్వహించారు. ఇంత పెద్ద పోటీ మన దేశంలో నిర్వహించబడడం ఇదే ప్రథమం. బహుమతులలో 25 అంబాసిడర్ కార్లు, 25 లాంబ్రెట్టా స్కూటర్లు, 51 జెన్ రిఫ్రిజిరేటర్లు, 25 టి. వి. సెట్లు, 25 రాలీబిస్కిట్లు, 125 కుట్టు మిషన్‌లు, 150 సైకిళ్ళు, 500 ట్రాన్సిస్టర్లు ఉన్నాయి. ఈ పోటీలో నాలుగు లక్షల ఎలిజిబిలిటీలు వచ్చాయి.

ఆంధ్రప్రదేశ్‌లో జంటనగరాలు, తెలంగాణా, రాయలసీమలలో 800 బహుమతులను ఈ నెల 12 న ఇస్తున్నారు. వీటిలో ఒక కారు, ఒక స్కూటరు ఉన్నాయి. ఈ ఉత్పత్తిని బాంబే డైయింగ్ సంపదిదార్లు జాంగారి వీరేశలింగం కమర్షియల్ కార్పొరేషన్ వారి సహకారంతో ఏర్పాటు చేసారు. హైదరాబాదుకు చెందిన శ్రీ హమీద్‌కు ప్రథమ బహుమతిగా అంబాసిడర్ కారు, శ్రీమతి సుధారామన్ షాకు ద్వితీయ బహుమతిగా స్కూటరు, శ్రీమతి ఉమాదేవిలోభోలాకు మూడవ బహుమతిగా రిఫ్రిజిరేటరు వచ్చాయి.

ఈ బాంబే డైయింగ్ కంపెనీ ఈ ఏడాది శత వార్షికోత్సవం జరుపుకొంటోందని కూడా శ్రీ స్వామి తెలుపుతూ, 1979 ఆగస్టులో యీ ఉత్సవాలు జరుగగలవన్నారు.

ఈ కంపెనీ 77 జనవరి నుంచి 78 మార్చి ఆఖరుకు రు. 101 కోట్ల పైగా వ్యాపారాన్ని నిర్వహించింది. ఈ సంస్థ 72—73 లో ఎగుమతులకు కేంద్ర ప్రభుత్వ అవార్డును పొందింది. డిజైనింగ్‌లో 18 వ జాతీయ అవార్డును, ఇంకా మరికొన్ని అవార్డులను పొందింది.

ఈ కంపెనీలో 12600 మంది కార్మికులు, 530 కి పైగా సాంకేతిక నిపుణులు, 1200 మంది గుమస్తాలు పని చేస్తున్నారు.

రు. 34 కోట్లతో కొత్త ఫాక్టరీ:

janata LOTTERY

8—9—1978వ తేదీన రాయ్‌బరెల్లీ వద్ద జరిగిన జనతా లాటరీ 12 వ డ్రా యొక్క 2 వ మిని డ్రా ఫలితములు :

మొదటి బహుమతి, రూ. 15,000— ఒఒ 187701
రెండవ బహుమతి రూ. 1,000 ఒఒ 399814
ఎల్ ఎల్ 197127 ఎం ఎం 439744 ఎస్. ఎస్. 244280 పి పి 169939.
మూడవ బహుమతి రు. 500. ఎల్ ఎల్. 349570 309899 ఎం ఎం 382547 230625 ఎస్ ఎస్ 358311 393506 ఒ ఒ 334739 321760 పి పి 339011 375576.
నాలుగవ బహుమతి రూ. 50. ఎల్ ఎల్ 345430 288553 350800 ఎం.ఎం.432747 238507 185686 ఎస్ ఎస్ 491210 185212 140456 ఒ ఒ 397662 368673 379435 పి పి 308111 364960 110789

ఐదవ బహుమతి రు : 25. ఎల్ ఎల్ 173920 273920 373920 473920 ఎం ఎం 125486 225486 325486 425486 125845 225845 325845 425845 ఎస్ ఎస్ 137635 105206 205206 305206 ఒఒ 288736 333736 488736 129798 229798 పి పి 109442 309442 290024 490024.
కన్సోలేషన్ బహుమతులు రు. 500. ఒ ఒ 187700 ఒ ఒ 187702

16—9—1978 ఫలితాలు వద్ద ప్రధాన డ్రా జరుగును.
గమనిక :—బహుమతులు గెలుపొందిన వారు తమయొక్క నంబర్లను అఫీషియల్ గజిట్‌నందు తనిఖీచేసుకోగలరు.

ఎస్. కె. బిశ్వాస్, ఐ.ఎ.ఎస్., స్పెషల్ సెక్రెటరీ, ఫైనాన్స్ అండ్ డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, ఉత్తరప్రదేశ్ ప్రభుత్వము.

TICKET RE. 1/- EACH
MAIN DRAW ON 16.9.78
మొదటి బహుమతి రు. 3 లక్షలు
ప్రతి 50 టిక్కెట్లకు ఒక బహుమతి గ్యారంటీ

ఆంధ్ర సచిత్ర వారపత్రిక మీరు చదివారా ?

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనుల రహదారులు మరియు భవనముల శాఖ

No. 39/78—78 **చిట్ టెండరు నోటీసు** తేది. 1—9—78

ఈ దిగువ పేర్కొనబడిన పనులకు లమ్‌సమ్ కాంట్రాక్టర్ పద్ధతిపై సూపరింటెండింగ్ ఇంజనీరు, భవన రదారులు శాఖ, విశాఖపట్నం వారిచే సీలు వేసిన టెండర్లు, నమోదు చేయబడి పని కెదురుగా నుదహరింపబడిన పేరుపొందిన కంపెనీల వద్ద నుండి కోరబడుతున్నవి. టెండర్లు తేది. 17—10—78 సాయంత్రం గం. 3—00 వరకు తీసుకొనబడును. అదే రోజున టెండర్లు గం3.15 ని.లకు తెరువబడును.

పని నెం.	పని పేరు	ధరావత్తు సొమ్ము: టెండరుతో పాటు డిమాండు డ్రాఫ్టు లేక చలానా ద్వారా	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు సమయమున బ్యాంకు గ్యారంటీ ద్వారా	ధరావత్తు సొమ్ము ఏ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుకు కట్టవలసినది.	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతో సహా	పని పూర్తి చేయు కాలం	పనికి టెండరు పెట్టుటకు అర్హులైన కంట్రాక్టర్లు
1.	శ్రీకాకుళం జిల్లా—బారువాలో ముప్పది పడకల హాస్పిటల్, దాని అనుబంధ భవనములు నిర్మించుట (రెండవ పిలుపు)	రు. 8100	రు. 5400	ఆర్. & బి. శ్రీకాకుళం	రు. పై. 104—26	12 నెలలు	రెండవ ఆపై తరగతులు
2.	టెండరు పత్రములు కొరకు అప్లికేషన్లు తేది. 30—9—78 వరకు తీసుకొనబడును.						
3.	టెండరు షెడ్యూలు ఖరీదు గవర్నమెంటు ట్రజరీలో సి. డబ్ల్యు. డి. రెమిటెన్సు III అడర్ రెమిటెన్సెస్‌కు పైన పేర్కొనబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి ఖాతాకు జమచేసి చలాన రిజిస్ట్రేషను తాలూకు ధృవ పత్రముల సహితంగా పంపవలయును. వారు చేసిన డిమాండు డ్రాఫ్టులు పై నుదహరించిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిపేరు జమకట్టి జతపరచినవీ ఆమోదింపబడును. డిమాండు డ్రాఫ్టులు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి హెడ్ క్వార్టర్సులో కాక ఇతర బ్యాంకులలో కట్టిన యెడల కలెక్షన్ చార్జీలకు అదనముగా రు. 2 ల (రెండు రూపాయలు) కట్టవలయును.						
4.	టెండరు పత్రములు కొరకు తేది. 30—9—78న చేసిన సరియైన దరఖాస్తులకు ఆ దరఖాస్తుదారులకు తేది 7—10—78 నుండి 13—10—78 వరకు సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో ఇవ్వగలరు. టెండరు పత్రములు పోస్టులో పంపబోరువారు లక్షిణేషన్లలో పాటు 25 × 40 సెం.మీ. సైజు ఖాళీ కవరుపై సరిపడు స్టాంపులు అంటించి చిరునామా వ్రాసి బుకింగు చేయబడును. పోస్టులో పంపిన టెండరు పత్రములు ఏ కారణముచేతనైనదీనూ చేరకపోయినదీనూ, ఆలస్యమైనదీనూ సూపరింటెండింగ్ ఇంజనీరు వారికి ఎట్టి బాధ్యత లేదు.						
5.	సూపరింటెండింగ్ ఇంజనీరు వారు ఏ టెండరునైనదీనూ ఏ కారణము నుదహరించకనే తిరస్కరించు అధికారం పొందియున్నారు.						
6.	ఎట్టి పరిస్థితులలోను టెండరు పత్రముల కొరకు జమ చేసిన సొమ్ము వాపసు ఇవ్వబడదు.						

యస్. మల్లిఖార్జునుడు,
సూపరింటెండింగ్ ఇంజనీరు,
రహదారులు మరియు భవనములశాఖ
విశాఖపట్నం.

తాడేపల్లిగూడెం మునిసిపాలిటీ టెండరు నోటీసు

తాడేపల్లిగూడెం పురపాలక సంఘమునకు 1978—79 సం.లకు కావలసిన స్టేషనరీ మరియు టపాసు ప్లానింగ్ సామానులు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు 27.9.78 తేది బుధవారం సాయంత్రం గం. 4.00 లోగా యీ క్రింది సంతకముదారుచేస్వీకరించబడును. టెండరుషెడ్యూలు పారము 1కి రు. 5—20లు తేది 26.9.78 సాయంత్రము గం. 3—00 లోపలయీ పురపాలక సంఘ ఖజానాలో చెల్లించి పొందవచ్చును.

ఇతర వివరములు ఆఫీసు పనివేళలు చేతలందు తెలుసుకొనగోరదమైనది.

(సం.) యల్. వెంకటేశ్వరరావు,
కమీషనరు మరియు ప్రత్యేకాధికారి.

భారత ప్రభుత్వము

డిపార్‌మెంట్ ఆఫ్ అటామిక్ ఎనర్జీ

న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్

టి. నెం. NFC/17/55/78: డి.ఎ.ఇ. హౌసింగ్ కాలనీ, మువులాలి, హైదరాబాదు—500762 నందలి షాపింగ్ సెంటర్ వద్దగల షాపు ఆవరణను ఈ క్రింది విధంగా వాణిజ్య వ్యాపారములకు కేటాయించుటకై భారత రాష్ట్రపతి తరపున ఆసక్తిగల వ్యక్తులనుండి సీలువేసిన టెండర్లు, సెంపరరీ షెడ్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాదు—500762 నందుగల సీనియర్ అడ్మిని స్ట్రేటివ్ ఆఫీసర్ & ఎస్టేట్ ఆఫీసర్ కార్యాలయములలో 18.9.78 వ తేది మ. 2.30 గం. వరకు అందుకొనబడి అదేరోజు మ. 3 గం. లకు తెరువబడును.

(ఎ) షాపింగ్ సెంటర్ : షాపు కేటాయించబడు ఎగ్జిక్యూటివ్ ట్రేడ్/వ్యాపారం : (1) మాంసం, గుడ్లు & చేపలు (2) బట్టలు & క్లాత్ లరింగ్ (3) కెడర్ గూడ్స్ & క్లాత్ రింగ్ (4) లాండ్రి. (బి) డి.ఎ.ఇ. హౌస్లలో గల గడ్డిని & తుప్పలు నరికి తొలగించుట.

(1) 5.8.78 నుండి 30.11.78 వరకు ఫ్లైర్ స్టేషన్, పోస్ట్ పాల్స్, నీటి రిజర్వాయర్, తాత్కాలిక షెడ్లలో సహ ఎస్. ఎస్. సి. చుట్టూతా పెరిగివున్న గడ్డిని మరియు పొదలను నరికి తొలగించుట. యూనిట్లు : లాట్ (2) 5.8.1978 నుండి ఒక సం. కాలంపాటు ఇ.సి.ఐ.ఎల్. ఎస్. ఎస్ పి. టి.ఐ.ఎస్.ఆర్. స్కూళ్ళలో మరియు ఎ. ఇ. హౌసింగ్ కాలనీ ప్రాంతాలు మినహా డి.ఎ.ఇ. హౌస్లలగల షుమారు 600 ఎకరాల భూమిలో పశువులు మేపుకొను హక్కు. యూనిట్లు : లాటు షరతులు మరియు టెండరు డాక్యుమెంట్లు (పోస్టు ద్వారా పంపబడవు) అకు రు. 2 (తిరిగి ఇవ్వబడదు) ను అకౌంట్స్ ఆఫీసర్, ఎస్.ఎస్.సి. హైదరాబాదు వారికి చెల్లించబడునట్లు క్రాస్ చేయబడిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు రూపంలో చెల్లిస్తూ వ్రాత పూర్వకముగా దరఖాస్తు పెట్టుకొని పై కార్యాలయమునుండి ఉ. 11 గం. లు 3 గం.ల మధ్య ది. 11.9.78 నుండి 15.9.78 వరకు పొందవచ్చును. ఒకవేళ టెండరుదారులు పై (బి) లో తెలియపర్చిన పనులను తనకి చేసుకొనదలచినచో ఈ కార్యాలయమును సంప్రదించండి. ఏ కారణములను తెలుపకయే ఏదేని లేక అన్ని ఆఫర్లను తిరస్కరించు అధికారం రిజర్వ్ చేసుకొనబడి వున్నది.

davp 645 (225)/78

గుతిలో పాఠశాలకు శంకుస్థాపన

గుత్తి, సెప్టెంబర్ 10: ఈనెల 5 వ తేదీన పంచాయతీరాజ్ శాఖామాత్యులు శ్రీ ఎం. బాగారెడ్డి ఇక్కడ బాలికల ఉన్నత పాటశాల భవనమునకు మరియు ఇసుర్రాల్లపల్లి ప్రాథమిక పాటశాల భవనమునకు శంకుస్థాపన గావించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేయబడిన సమావేశములకు శాసన సభ్యులు శ్రీ కె. వెంకట రామయ్య అధ్యక్షత వహించారు. సమావేశాలలో మంత్రి శ్రీ బాగారెడ్డి మాట్లాడుతూ, పాటశాల భవనముల నిర్మాణ కార్యక్రమము "పనికి ఆహారము" పథకము క్రింద చేపట్టబడుతుందని, ఈ పథకము క్రింద ఉప్పుడు గోధుమలు పంపిణీ చేయబడుతుందనీ, బియ్యము కూడ సరఫరా చేయుటకు ప్రయత్నము జరుగగలదని తెలియజేసారు. ఈ జిల్లాలో వర్షాభావము ఎక్కువగా యున్నదని, కొన్ని గ్రామాలలో త్రాగు నీటి కొరత చాలా వున్నదని తెలిసిందని నీటి కొరతవున్న గ్రామాలకు రిగ్గులను పంపే ఏర్పాటు చేస్తామని కూడ తెలియజేశారు.

గుత్తి బాలికల ఉన్నత పాటశాల భవన నిర్మాణమునకు రు. 25 వేలు డా. శుంఠలమ్మ విరాళంగా యివ్వబడుము, యిసుర్రాల్ల పల్లి లక్ష్మయ్య చౌదరి ప్రాథమిక పాటశాల భవన నిర్మాణమునకు ఉచితంగా స్థలము నివ్వటము చాలా హర్షించదగ్గ విషయమని తెలుపుతూ, ప్రజోపయోగ కార్యక్రమాలకు ఉదారంగా విరాళాలు యివ్వాలనిని ప్రజలు ముందుకు రావాలని మంత్రి కోరారు.

ఈ సమావేశాలకు అనంతపురం శాసన సభ్యులు శ్రీ బి. టి. యల్. యస్. చౌదరి, తాడిపత్రి శాసన సభ్యులు శ్రీ డి. వెంకటరెడ్డి జిల్లా కలెక్టర్ శ్రీ నారాయణరెడ్డి, సంచాయతీరాజ్ చీఫ్ ఇంజనీరు శ్రీ యస్. రామచంద్రరావు, యస్. ఇ. శ్రీ యు. రాధకృష్ణమూర్తి, జిల్లా పరిషత్ సెక్రటరీ శ్రీ అచ్యుయ్యశాస్త్రి, బి.డి.ఒ. శ్రీ ఎ. రంగనాథం తదితరులు హాజరైనారు.

కొలంబో, సెప్టెంబరు 10: శ్రీలంక తపాలు, టెలి కమ్యూనికేషన్ల శాఖలమంత్రి శ్రీ షెల్టన్ జయసింగె గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

దిపాలకొల్లు కో ఆపరేటివ్ సుగర్స్ లిమిటెడ్,
పూలవల్లి, (వ. గో. జిల్లా)
టెండరు నోటీసు

పై సంస్థకు ఫ్యాక్టరీ వారికి 500 మెట్రిక్ టన్నుల వెనాలజాతి ఆడవి వంట చెరకు అవగా పరిమాణ, వేగన, తాండవ మరియు చింత, జాలుర్లలో ఉపయోగించుటకు కావలసియున్నది. వంటచెరకు 2'—5'' నుండి 2'—8'' పొడవు, 8'' నుండి 12'' వ్యాసము కలిగిఉండవలెను. ఆసక్తికలవారు రు. 200 లు డిపాజిట్టు చెల్లించి, ది. 18.9.1978వ తేది మధ్యాహ్నము 3 గంటలలోగా టెండరు దాఖలుచేయవచ్చును. పూర్తి వివరములు ఫ్యాక్టరీ కార్యాలయము నుండి పనివేళలు లేళలలో పొందవచ్చును.

డా॥ ఎం. జి. జి. నాయుడు,
మేనేజింగ్ డైరెక్టరు.
పూలవల్లి, తే. 7.9.78.

జాతీయ సేవా వాలంటీర్ల పథకము
(ఎస్. ఎస్. వి. ఎస్)
(స్త్రీలకు మాత్రమే)

భారతప్రభుత్వమువేనిర్వహింపబడుచున్న ఎస్. ఎస్. వి. ఎస్. [పథకము] నందు ఉచిత సేవనముకై వాలంటీరుగా పనిచేయుటకు 31—12—78 నాటికి 25 సం.ముల లోపు వయస్సుగల స్త్రీలు యీదిగువ ఉదహరించిన విధముగా అర్హతలను వెంటనే పంపవలెను.

20వ జూలై విద్యాసంస్థలను స్థాపించి ఒక సంవత్సరమువరకు క్రమత్తో పనిచేయువలెను.

అర్హతలు :

డిగ్రీ లేక డిప్లొమా విద్య పూర్తిచేసిన వారు, ప్రశంసనీయమైన సాంఘిక సేవ చేసిన వారికి ఆర్హత, పక్షపాతులు పరిశీలింపబడును.

ఎస్. ఎస్. ఎస్. లేదా ఎస్. సి. సి.లో పాల్గొన్న వారు అర్హులు. ఎంపిక చేయబడిన వారికి మూడువారములు పరిశీలన విద్యావిధానములో శిక్షణ ఇవ్వబడును. శిక్షణ ప్రారంభమైనప్పటినుండి వెలకు రు. 175/— ఉపకార వేతనము, వెలకు 25—00 ప్రయాణము, తదితర ఖర్చుల నిమిత్తము పం.మువకమొత్తము 900—00 చొరకు చెల్లించబడును. ఈ ప్రకటన ప్రకటించబడిన తేదీ నుండి 2 దినములలోగా దరఖాస్తుఫారము తదితర వివరములు కోరుతూ, [మీ చిరునామా గల కవరుకు 40 పైసలు స్టాంపులు అంటించి] యూత్ కో ఆర్డినేటర్, నెహ్రూ యువక కేంద్రము, 27—6—32, గవర్నరుపేట, విజయవాడ—2 నకు వ్రాయవలెను.

(సం) బి. సుదర్శనం
యూత్ కో ఆర్డినేటర్
విజయవాడ—2.

భారత ప్రభుత్వము

స్టాఫ్ సెలెక్షన్ కమిషన్

పరిశోధకులు, వగైరాల పరీక్ష, 1979

రు. 425—700 జీతం స్కేలునందు సుమారు 50 పరిశోధకుల ఖాళీలను రు. 380—640 జీతం స్కేలునందు సుమారు 400 పరిశోధకుల ఖాళీలను పరీక్ష ద్వారా భర్తీ చేయవలసి వుంది.

ఈ పరీక్షకు సంబంధించిన పూర్తి వివరములు గల సంపూర్ణ ప్రకటన, దరఖాస్తు యొక్క నమూనాతో సహా ఎంప్లాయిమెంట్ న్యూస్ వీక్లీ/ రోజ్‌గార్ సమాచార్ ప్రతికలయందును, మరియు తేది 9 సెప్టెంబరు 1978తో వెలువడిన యీక్రింది పత్రికలయందు కూడా ప్రచురింపబడినవి.

(1) ది హిందూ— మద్రాసు, (2) ది అమృత బజార్ పత్రిక—కలకత్తా, (3) ది స్టేట్స్‌మన్ ఇండియా—ఢిల్లీ, (4) ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్—బొంబాయి, (5) ది నార్దరన్ ఇండియా పత్రిక—అలహాబాద్ (6) ది నవభారత్ టైమ్స్ (హిందీ)—ఢిల్లీ, (7) ది దవాత్ (ఉర్దూ) —ఢిల్లీ.

1953 జనవరి 2వ తేదీ

ఖండసారి పరిశ్రమకు సహాయం: ప్రధానికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

ఖండసారి పరిశ్రమ అంతరించి పోకుండా కాపాడటానికి ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ 43 మంది పార్లమెంటు సభ్యులు ప్రధానికి విజ్ఞప్తి సమర్పించారు.

ఎక్సైజు సుంకం, అమ్మకపు పన్నునుండి ఖండసారి పరిశ్రమను పూర్తిగా మినహాయించాలని, పరిశ్రమ తీసుకున్న ఋణాలపై మారిటోరియం విధించాలని, మూలధనంపై వడ్డీ తక్కువగా ఉండాలని విజ్ఞప్తిపత్రంలో కోరారు.

అన్ని పార్టీలకు చెందిన ఈ పార్లమెంటు సభ్యులు భారత్‌ఖండసారి చక్కెర ఉత్పత్తి దారుల సంఘ ప్రతినిధులతో కలిసి ప్రధాని వద్దకు వెళ్లారు. ఈ ప్రతినిధి వర్గానికి శ్రీయుతులు లఖన్ భట్వాల్, ఎస్. కె. డాగా, ఎం. హెచ్. పట్వారీలు నాయకత్వం వహించారు. చక్కెరపై కంట్రోలను తొలగించి నందువల్ల, ప్రభుత్వం చక్కెర మిల్లులకు ఎక్సైజు సుంకానికి సంబంధించి పెద్ద మొత్తంలో రాయితీలనిస్తున్నందువల్ల దేశములో ఖండసారి కర్మాగారాలు తీవ్రమైన సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నట్టు ప్రతినిధి వర్గం ప్రధానికి తెలియజేసిందని ఎం. పి. లు చెప్పారు.

మారుమూల గ్రామీణ ప్రాంతాలలో నెలకొల్పబడివున్న ఈ చిన్నతరహా పరిశ్రమ చక్కెర మిల్లులతో పోటీ చేయలేకపోతున్నదని ప్రతినిధి వర్గం తెల్పింది.

పార్లమెంటు సభ్యులు డాక్టర్ రఫీక్ జకరియా, రతన్‌సింగ్ రజౌరి, టి. ఎన్. సెగల్ ప్రధానికి విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. విజ్ఞప్తి పత్రంపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు ఎన్.ఎన్. భండారి, రవిరాయ్, సి. పి. నాయక్, పి. ఆర్. అంతూలే, ఎన్. ఎన్. మిశ్రా, కల్పనాదరాయ్, పి. రామమూర్తి, భూపేష్ గుప్తా, వి.కిశోరేసి, సి. సుబ్రహ్మణ్యం, డి. కె. బారువా ఉన్నారు.

ప్రతినిధివర్గం ప్రధాన మంత్రితో కూడుకొని ఆర్థిక మంత్రి శ్రీ హెచ్. ఎం. పటేల్‌ను, వ్యవసాయ మంత్రి శ్రీ ఎన్. ఎస్. జర్నాలా, వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ భాను ప్రతాప్‌సింగ్, ఆర్థిక శాఖ సహాయ మంత్రి శ్రీ నరేష్‌చంద్ర అగర్వాల్, దేశీయాంగ శాఖ సహాయం మంత్రి శ్రీ పాటిల్‌ను కలుసుకున్నది.

ఓం పాల్ సింగ్, త్యాగికి బెయిలు మంజూరు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

శ్రీ మహేష్‌కుమార్‌ను, ఆయన స్నేహితురాలని బలవంతంగా ఎత్తుకుపోయారనే ఆరోపణపై విచారించబడిన శ్రీ ఓంపాల్ సింగ్ (తిహార్ నమ్మకస్థుడు), శ్రీ త్యాగి (యువజనతా) ని హైకోర్టు ఆదేశాల దృష్ట్యా బెయిల్‌పై విడుదల చేయవలసిందని మెట్రోపాలిటన్ మేజిస్ట్రేటు ఉత్తర్వు చేశారు.

కేంద్ర వరద సహాయ సంఘం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

జనతాపార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ శ్రీ మురళి మనోహర్ జోషి (ఎం. పి.) క్విస్ సర్‌గా ఇద్దరు సభ్యులగల కేంద్ర వరద సహాయ సంఘాన్ని నియమించారు. ఈ సంఘం [illegible] ప్రాంతాలలో కార్యక్రమాలను చేపడుతుంది. [illegible] సహాయం పొందేందుకుగాను [illegible], ఇళ్లు, పశువులు మొదలగునవి నష్టపోయింది.

అళ్లగడ్డలో రాష్ట్ర శిలా శిల్పుల మహాసభ

అళ్లగడ్డ, సెప్టెంబరు 10:

ఆంధ్రప్రదేశ్ శిలా శిల్పుల మహాసభలు అక్టోబరు 14, 15, 16 తేదీలు మూడు రోజులు పాటు ఇక్కడ శ్రీ కారద శిల్ప కళాక్షేత్ర భవనంలో జరుగుతాయి. ఈ సభలలో కళా ప్రదర్శన జరుగుతుంది. ఆత్మకూర్ ప్రదర్శనలో పేరు పొందిన వాటికి బహుమతులు ఇస్తారు. వివరములకు శ్రీ దురగడ్డ బాలవీరాచారి ఈ విషయాన్ని తెలియజేస్తూ వివరాలకు శ్రీ డి.రామకృష్ణమాచారి, కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ శిలాశిల్పుల అప్పాన సంఘము, టి. బి. రోడ్డు, అళ్లగడ్డ పి. ఒ. కర్నూలుజిల్లా అనే చిరునామాకు వ్రాసి తెలుసుకోగోరుచున్నారు.

భాష విషయంలో వత్తిడి నిష్ప్రయోజనం: మురార్జీ

లక్నో, సెప్టెంబరు 10 ఉర్దూకు ద్వితీయ అధికారభాష ప్రతిపత్తి కల్పించే విషయంలో నిర్ణయం చేయవలసిందని యు. పి. ప్రభుత్వానికి తాము వత్తిడి చేయజాలమని ప్రధానమంత్రి శ్రీ మురార్జీ దేశాయ్ స్పష్టంచేశారు.

ఉర్దూ అకాడమీ గ్రంథాలయం, పఠన మందిరానికి ప్రారంభంచేస్తూ భావవ్యక్తీకరణకు ఉర్దూ చక్కని భాషగా వర్ణించారు. విస్తరణకు, వాడుకకు ఈ భాషకు ఎన్నో అవకాశాలు కలవన్నారు. అయితే ఏ భాషనయినా బలవంతంగా రుద్దదలిస్తే అది ఆచరణలో అంతగా ఫలించక పోవచ్చునన్నారు. ఉర్దూ అకాడమీ సేవలను ప్రశంసించారు. జైలులో వుండగా తాము ఉర్దూ వార్తా ప్రసారాన్ని వినేవాళ్లమని. కాని విదులయాక పూర్తిగా మరచిపోయామని చెప్పారట.

ముఖ్యమంత్రి శ్రీ రాంనరేశ్‌యాదవ్ ఉర్దూ స్వాతంత్ర్య పోరాటంలో ప్రజలను ఉత్తేజపరచడంలో గొప్పపాత్ర నిర్వహించిందన్నారు.

సభ్యమండలిలో బాధితులకు రాష్ట్ర ఎన్. ఎస్. యు. ఐ. అధ్యక్షుడు శ్రీ జలీల్‌పాషా సహాయం అందచేస్తున్న దృశ్యం. విద్యార్థి నాయకులు శ్రీ మహమ్మద్‌ఫసియుద్దీన్, శ్రీ కాశీనాథ్, తదితరులనుకూడి చిత్రంలో చూడవచ్చు.

వెనుకబడిన తరగతుల సంక్షేమానికి కేటాయింపు రు. 355 లక్షలకు పెంపు

హైదరాబాదు, సెప్టెంబరు 10:

భూగతిష్ఠ పరిమితిక్రింద పొంది, వెనుకబడిన తరగతులకు కేటాయించిన భూములక్కి పేద్దవు పాపుల ప్రత్యక్షంవంటి అభివృద్ధి పనులకుగాను 1978—79 సంవత్సరానికి రు. 40 లక్షలు కేటాయించినట్లు సాంఘిక సంక్షేమను, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖామంత్రి శ్రీ కె. వి. ఆర్. ఎన్. పద్మనాభరాజా శాసనసభలో వెల్లడించారు.

సాంఘిక సంక్షేమశాఖ పద్దును సభలో ప్రతిపాదిస్తూ, వెనుకబడిన తరగతుల సంక్షేమంపై వివరణ ఇస్తూ మంత్రి వివిధసంస్థల ద్రవ్య సహాయంతో వెనుకబడిన తరగతుల సహకార ఆర్థికసంస్థ ద్వారా ఈ పథకం అమలు చేయబడుతుందన్నారు.

మంత్రి ఇలా అన్నారు:

వెనుకబడిన కులాలవారి సంక్షేమానికిగాను 1978—79 లో మొదట ప్రణాళికపరంగా చేసిన కేటాయింపు రు. 225.00 లక్షలు మాత్రమే కాని కేటాయింపును ఆధికం చేయవలసిన అవసరాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ కేటాయింపును రు. 355.00 లక్షలకు పెంచింది.

వెనుకబడిన తరగతుల వారికి విద్యార్థి వేతనాలు మంజూరుచేసే నిమిత్తం 1978—79 బడ్జెటు అంచనాలలో 174.42 లక్షల మొత్తం కేటాయించబడింది.

ప్రభుత్వ వెనుకబడిన తరగతుల విద్యార్థుల హాస్టళ్ల నిర్వహణకుగాను 1978—79 బడ్జెటులో రూ. 172.57 లక్షలమొత్తం కేటాయించబడింది.

లోగడ ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు, విద్యార్థులు నడిపే హాస్టళ్లలో వసతి సౌకర్యాలు కల్పించడానికి ఏవిధమయిన కేటాయింపుగాని ఉండేదికాదు. ఇందుకుగాను ఇప్పుడు ప్రభుత్వం మొదటిసారిగా రూ. 9 లక్షల మొత్తాన్ని కేటాయించింది. 1460 మంది ఆర్థికంగా వెనుకబడిన తరగతుల విద్యార్థులకు, విద్యార్థులు నడిపే హాస్టళ్లలో వసతి సౌకర్యాలు కల్పించబడినాయి.

ప్రస్తుతం ఈ శాఖ వెనుకబడిన తరగతుల హైస్కూలు విద్యార్థులకోసం 351 ప్రభుత్వ హాస్టళ్లను నిర్వహిస్తున్నది. దాదాపు అన్ని ప్రభుత్వ హాస్టళ్లు ప్రస్తుతం అద్దె భవనాలలో ఉన్నాయి.

బలహీనవర్గాల వారికి హాస్టలు భవనాల నిర్మాణానికి రుణాలు మంజూరు చేయాలని, భారత రిజర్వు బ్యాంకు, షెడ్యూలు బ్యాంకులకు కొన్ని మార్గదర్శక సూత్రాలు చేసింది. వాటిని దృష్టిలో ఉంచుకొని వెనుకబడిన తరగతుల వారికోసం హాస్టలు భవనాలను నిర్మించేందుకు, రుణాలకుగాను జాతీయ, వాణిజ్య బ్యాంకులను కోరడం జరిగింది. ఈ భవనాల నిర్మాణానికిగాను ప్రభుత్వ గ్యారంటీమీద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు రు. 20 లక్షల మొత్తాన్ని బ్యాంక్ ఆఫ్ బరోడా రూ. 10 లక్షల మొత్తాన్ని రుణాలుగా యిచ్చాయి. ఈ ఏడు వాణిజ్య బాంకులనుంచి సుమారు రు. 50 లక్షల మేరకు రుణాలు సేకరించడానికి సంప్రతింపులు జరుగుతున్నాయి. ఈ హాస్టలు భవనాల నిర్మాణపు పనులు, వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ ద్వారా చేపట్టబడుతున్నవి. 60శాతం మేరకు ప్రభుత్వ విరాళం, 40 శాతం మేరకు బ్యాంకులవాటా, సైజు సంస్థకు విడుదల చేయబడ్డాయి. అన్ని హాస్టళ్లకు భవనాలను దశంవారీగా నిర్మించాలని సంకల్పించబడింది.

ప్రభుత్వం ఇంతవరకు రూ. 58 లక్షల మొత్తం కేటాయించింది. ఈ భవనాల నిర్మాణముకోసం 1978—79 లో రూ.51.00 లక్షల మొత్తం కేటాయించబడింది. ఆ మొత్తాన్ని బ్యాంకుల రుణాలతో హాస్టలు భవనాలు నిర్మించబడతాయి. ఇంతవరకు 158 హాస్టలు భవనాల నిర్మాణానికి మంజూరు ఇవ్వడం జరిగింది. వాటికిగాను 23 హాస్టలు భవనాల నిర్మాణం పూర్తి అయింది. మిగిలిన భవనాల నిర్మాణం వివిధ దశలలో వున్నవి.

స్వచ్ఛందంగా కులాంతర వివాహం చేసుకున్న దంపతులలో భర్తగాని, భార్యగాని, జాబితాలోని వెనుకబడిన తరగతులకు చెందిన వారయినట్లయితే ప్రోత్సాహక చర్యగా వారికి రూ. 500 లు మంజూరు చేయబడుతున్నది. 1977—78లో రూ.71,500 లు కులాంతర వివాహం చేసుకున్న 143 మంది దంపతులకు ప్రోత్సాహకాల నిమిత్తం ఖర్చు చేయబడింది. ఇందు నిమిత్తం 1978—79 సంవత్సరానికి రూ. 64,500 మొత్తం కేటాయించబడింది.

ఆల్విన్ బస్‌బాడీ నిర్మాణ విభాగం ఆర్. టి. సి. తీసుకునే యోచన

హైదరాబాదు, సెప్టెంబర్ 10:

హైదరాబాదు ఆల్విన్ మెటల్ వర్క్స్‌లోని బస్ బాడీ నిర్మాణ విభాగం రాష్ట్ర రోడ్ రవాణా సంస్థ చేపట్టే విషయం ఇదివరకే పరిశీలనలో ఉందనీ, ఇది లాభసాటిగా, గిట్టుబాటుగాఉంటే తప్పక చేపడతామని రాష్ట్ర రవాణా శాఖామంత్రి శ్రీ ఎ. వెంగళరెడ్డి తెలియజేశారు.

రోడ్ రవాణా సంస్థకు చెందిన బస్ బాడీల నిర్మాణపు కాంట్రాక్టు వనికి హెచ్చు రేట్లు వసూలు చేస్తున్న ఆల్విన్ కంపెనీకి ఋణాలు ఇస్తున్నారనీ, తక్కువ రేట్లు తెలిసినవారికే ఋణాలు ఇవ్వాలని కోరారు.

ఆల్విన్ కంపెనీకి ఏటా రెండు వేల వాహనాలను తయారుచేసే స్థోమత ఉందనీ, అదీగాక ప్రైవేటు కంపెనీలకన్నా ఈ సంస్థలో తయారయ్యే బస్ బాడీలు మెరుగ్గా ఉండడం, సకాలంలో రోడ్ రవాణా సంస్థకు అందజేయడంవల్ల ఆల్విన్ కంపెనీకి బస్ బాడీల నిర్మాణం అప్పగిస్తున్నామని రవాణామంత్రి వివరించారు.

ఒక ప్రైవేటు కంపెనీకి గత సంవత్సరం 76 బస్‌ల నిర్మాణానికి ఆర్డరు ఇవ్వగా, ఇప్పటికే 63 బస్‌లు సప్లయి చేయవలసి ఉన్నదని మంత్రి చెబుతూ, ఆల్విన్ కంపెనీ పేర్కొనే రేట్లలోను, మిగతా కంపెనీల రేట్లలోను కొద్ది తారతమ్యం ఉందని అంగీకరించారు. అయితే ఒక్కొక్క వాహనంమీద రోజుకు రు. 500 ఆదాయం వస్తుందనీ, ప్రైవేటు కంపెనీలు సకాలంలో బస్‌లను అందించలేకపోవడంవల్ల వచ్చే నష్టం ఈ తేడాలో భర్తీ అయిపోతుందని శ్రీ వెంగళరెడ్డి పేర్కొన్నారు.

ప్రతిపక్ష ఉప నాయకుడు శ్రీ ఎస్.జైపాల్ రెడ్డి చిన్న కంపెనీలను అభివృద్ధి పరచాలనీ, వాళ్లు బస్‌లు అందించడం ఆలస్యంచేస్తే వారికి ఇచ్చే కోటాను తగ్గించాలి తప్ప, చిన్న కంపెనీలను మొత్తంగా నిర్మూలించరాదన్నారు.

శ్రీ ఎం. వెంకయ్య నాయుడు (జ) ప్రసంగిస్తూ, రోడ్ రవాణా సంస్థ, ఆల్విన్ కంపెనీలు రెండూ ప్రభుత్వ యాజమాన్య సంస్థలే గనుక ఆల్విన్ కంపెనీలోని బస్ బాడీ నిర్మాణపు యూనిట్‌ను ఆర్.టి.సి. చేపట్టి, దాని వల్ల వచ్చే లాభాన్ని ప్రయాణికులకు ఖర్చు పెట్టాలని సూచించగా మంత్రి సైతం సమాధానం చెప్పారు.

శ్రీ సి. జంగారెడ్డి (జ) ఎక్కువ రేట్లు చేసినా ఆల్విన్ కంపెనీకే కొండర్లు ఇస్తున్నారనీ, తక్కువ రేట్లు తెలిసినవారికే కొండర్లు ఇవ్వాలని కోరారు.

గుంతకల్లులో కృష్ణాష్టమి

గుంతకల్లు, సెప్టెంబరు 10: గుంతకల్లు నందు స్థానిక విశ్వహిందూ పరిషత్ వారి ఆధ్వర్యంలో శ్రీ కొండదాసస్వామి దేవాలయంలో కృష్ణాష్టమి జరిగింది. చేకిరి చార్యుల స్వాగతోపన్యాసము కావించారు. శ్రీ చంద్రమౌళి అధ్యక్షతను బహిరంగసభ జరిగింది. శ్రీ విజయానందులు, కృష్ణమాచారి, శ్రీ కృష్ణమనీయుడు ఉపన్యసించిరి.

ఈ సందర్భంగా పనలీ వారు గీతాచార్యుని చిత్రము గల 25 పైసల బిళ్ల విడుదల చేశారు. శ్రీ డి. రామాపురయ అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. కె. రంగయ బిళ్లను ఆవిష్కరించారు. పరిషత్ తరపున పడిపిన గీతాపఠనం యందు గెలుపొందిన వారికి ఎన్. కె. రంగయ్య బహుమతి ప్రదానం చేసినారు. పరిషత్ సహకార్యదరి వందన సమర్పణ గావించిరి.

పరదలపల 341 గూడ్సు బళ్ళు, 98 పాసింజరు రైళ్ళు రద్దు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 పరదల భీభత్సం కారణంగా రైల్వేలలో మొత్తం మీద 341 గూడ్సురైళ్ళు, 98 పెద్ద, చిన్న పాసింజరు బళ్లు ఇవాళ రద్దయినాయి.

తూర్పు, ఉత్తరభారతదేశానికి ఇందువల్ల బొగ్గు పొదలయిన నిత్యావసర వస్తువుల రవాణా నామమాత్రమైపోయింది. మొగల్ సరాయి జంక్షన్‌గుండా గూడ్సు, పాసింజరు బళ్ళరాకపోకలే చాలా తగ్గిపోయాయి. నిజానికి రద్దయిన పాసింజరు రైళ్లు 198. వీటిలో బొగ్గు కొరతవల్ల రద్దయినవి 100.

తూర్పు, ఉత్తర భారతంలో 42, ఈశాన్యభారతంలో 12 మెయిలు ఎక్స్‌ప్రెస్ రైళ్లను రద్దుచేశారు. ఢిల్లీనుంచి తిరువనంతపురం వెళ్లే మెయిలు, కలకత్తా వెళ్లే రాజధాని ఎయిర్ కండిషన్డు ఎక్స్‌ప్రెస్‌లు ఇవాళ ఇక్కడ రద్దుచేశారు.

ఆదోని పట్టణంలో రైల్వే అభివృద్ధి కార్యక్రమాలు

ఆదోని, సెప్టెంబరు 10:

వ్యాపార కేంద్రమైన ఆదోనిలో నవజీవన్ ఎక్స్‌ప్రెస్‌ను నిలవడానికి, తద్వారా గుజరాతు, అహ్మదాబాద్ వైపు ప్రయాణం చేసే ప్రయాణికులకు సౌకర్యం కలుగచేయడానికి తగిన చర్యలు తీసుకొనబడతాయని దక్షిణ మధ్య రైల్వే డివిజనల్ మానేజరు డెంటు శ్రీ వి. రాధాకృష్ణ (గుంతకల్లు) ఇక్కడ తెలియజేశారు.

గత మూడు మాసాల నుంచి ఆదోనిలో వ్యాగన్ల కొరత వుందని, వ్యాగన్లు ఖాళీ అయిన తర్వాత మరల లోడ్ చేయుటకు అధికారులు అనుమతించటంలేదని సభ్యులు తెలిపారు. వ్యాగన్‌ల కొరత త్వరలోనే తీర్చుటకు చర్యలు తీసుకోగలమని శ్రీ రాధాకృష్ణ హామీ ఇచ్చారు.

ఆదోనిలోని రెండవ లెవల్ క్రాసింగు శాశ్వతం చేయుటకు, మునిసిపాలిటీ మొత్తం ధనం డిపాజిటు చేయాలని, అప్పుడే లెవల్ క్రాసింగ్ రోడ్డు రిపేరికి చర్యలు తీసుకొనబడగలవని అన్నారు.

ఆదోనిలోని రైలుస్టేషను గూడు షెడ్డుకు రోడ్డు వర్షాకాలంలో నిరుపయోగం అని సభ్యులు తెలుపగా, ఆగస్టు నెలలో రోడ్డు రిపేరి చేయుటకు కాంట్రాక్టర్లకు అప్పగించామని ఆయన తెలిపారు.

బొగ్గు దిగుమతికి ఒక ప్రత్యేక రైల్వే సైడింగ్ నిర్మాణం ఆలోచనలో ఉన్నట్లును, ప్రకేనును శాశ్వతంగా నిల్వడానికి త్వరలో జరుగుతుందని హామీ ఇచ్చారు.

నోవర్ బ్రిడ్జి నిర్మాణం తాత్కాలికంగా నిలిచిపోయిందని, ప్రస్తుతం అది కోర్టులో వున్నందున రైలు విభాగం పూర్తి చేయాల్సిన భాగం పూర్తి కావడాన్కి కొంతకాలం పడుతూందని, లెవెల్ క్రాసింగ్ రోడ్డు మధ్యలో ఉన్నందున ట్రాఫిక్ సౌకర్యార్థం దానిని పర్మనెంటు చేయటం జరుగుతుందని అన్నారు.

ఎగుమతులు— దిగుమతులు భారీఎత్తున పెరిగినందువలన గుంతకల్లు మోటార్ గేజ్ గూడ్సుషెడ్డు రు. 25 వేలతో నిర్మాణానికి చర్యలు తీసుకోవడం జరిగిందని తెలిపారు.

ఆదోనిలోని టికెట్టు కలెక్టర్ల గది ప్లాటుఫారం బయట బుకింగ్ ఆఫీసుప్రక్కనే వుండాలన్న మానవ పరిశీలనలో ఉన్నదని తెలిపారు. (వ్య. ప్ర.)

అదృష్టం కోసం మీరు
సముద్ర గర్భాలలో వెదకనవసరం లేదు!
యు. పి. స్టేట్ లాటరీ
టిక్కెటు కొని 30 రోజులలో అదృష్టాన్ని గెలవండి!
మొదటి బహుమతి
1,00,000
తొమ్మిది లక్షల రూపాయలు
PRIZE GUARANTEED ON EVERY 50 TICKETS
★ రెండవ బహుమతి రు. 90,000
★ వేలకొలది ఇతర ఆకర్షణీయమైన బహుమతులు.
★ 2 ఆకర్షణీయమైన మినీ కారులు.
★ ప్రధాన డ్రా: 5-10-1978
★ నేడే మీ టిక్కెట్లు కొనండి.
ఎస్. కె. బిస్వాస్, ఐ.ఎ.ఎస్., స్పెషల్ సెక్రటరీ, ఫైనాన్స్ అండ్ డైరక్టర్ ఆఫ్ స్టేట్‌లాటరీస్, గవర్నమెంటు ఆఫ్ యు. పి.
PRICE PER TICKET Rs.2/-
GAYWAYS
ప్లాటిక్సులు: మెసర్స్ ప్యారడైజ్ లాటరీ సెంటర్, 124, పార్క్ రోడ్, సికిందరాబాద్.

పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీరువారి కార్యాలయము

పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు

టెండరు నోటీసు నెంబరు 14/78-79 తేది 31-8-1978

ఈ క్రింద పేర్కొనబడిన పనులకు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు పంచాయతీరాజ్, ఏలూరు వారిచే సీలు వేసిన టెండర్లు రిజిస్టర్డు కాంట్రాక్టర్ల వద్దనుండి కోరబడుతున్నవి. టెండర్లు 19—9—1978 తేదీ సాయంత్రము గం. 4—00 వరకు తీసుకోబడును. అదేరోజు సాయంత్రము గం. 4—15 లకు టెండర్లు పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారిచేగాని, వారిచే నియమించబడిన వారిచేగాని తెరువబడును. టెండరు షెడ్యూలు ఖరీదు "జిల్లా పరిషత్ జనరల్ ఫండు పశ్చిమ గోదావరిజిల్లా" మరియు సేల్సుటాక్సు "040 Receipts under Sales Tax" కు చలాను రూపంలో కట్టి దరఖాస్తునకు జతపరచవలయును.

టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు కాంట్రాక్టర్లనుండి 16—9—1978వ సాయంత్రము గం. 4—30వి.ఐ వరకు తీసుకోబడును. పదరు పని తాలూకా టెండరు డాక్యుమెంట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయములో 18—9—1978 తేదీన ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చును.

వ.నెం.	పనిపేరు	అందా విలువ	ధరావతు మొత్తం	కాంట్రాక్టు విధానము	పనిపూర్తి చేయవలసిన కాలము	టెండరు షెడ్యూలు ఖరీదు	సేల్సుటాక్సు
1.	2.	3.	4.	5.	6.	7.	8.
1.	మొగల్తూరువద్ద వెనుకబడిన వర్గముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	లక్షం రూపాయలలో 1.00	రు. 2500	ఎల్.ఎస్	6 నెలల	రు.పై. 50—00	రు.పై. 1—50
2.	కొవ్వూరు వద్ద షెడ్యూలు కులముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	1.70	4250	ఎల్.ఎస్	„	50—00	1—50
3.	ఆకివీడు వద్ద షెడ్యూలు కులముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	1.60	4000	ఎల్.ఎస్	„	50—00	1—50
4.	ఆకివీడు వద్ద షెడ్యూలు కులముల బాలికల హాస్టలు భవనము నిర్మాణము.	1.60	4000	ఎల్.ఎస్	„	50—00	1—50
5.	కొవ్వూరు వద్ద షెడ్యూలు కులముల బాలికల హాస్టలు భవనము నిర్మాణము.	1.90	4750	ఎల్.ఎస్	„	50—00	1—50
6.	మొగల్తూరు వద్దషెడ్యూలు కులముల బాలికల హాస్టలు భవనము నిర్మాణము.	1.50	3750	ఎల్.ఎస్	„	50—00	1—50
7.	భీమవరం వద్ద షెడ్యూలు కులముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	1.90	4750	ఎల్.ఎస్	„	50—00	1—50
8.	నర్సాపూరు వద్దషెడ్యూలు కులముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	2.30	5750	ఎల్.ఎస్	„	50—00	1—50
9.	కోయరాజమండ్రి వద్ద ఆశ్రమ భవనము నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
10.	పాలకొల్లు వద్ద షెడ్యూలు కులముల బాలికల హాస్టలు భవనము నిర్మాణము.	2.55	6375	ఎల్.ఎస్	„	50—00	1—50
11.	భీమడోలు వద్ద షెడ్యూలు కులముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	1.30	3250	ఎల్.ఎస్	„	50—00	1—50
12.	తణుకు వద్ద వెనుకబడిన వర్గముల బాలుర హాస్టలు భవనము నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
13.	వేములదీవి యొక్క చిన్నమ్మె నవారి లంకలో కమ్యూనిటీ సైక్లోన్ షెల్టర్ నిర్మాణము	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
14.	వేములదీవి యొక్క బియ్యపుతిప్ప వద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
15.	వేములదీవి యొక్క పొరుదుకడవ వద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
16.	వేములదీవి వద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
17.	వేములదీవి శివారు ప్రకాశపురం వద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
18.	తూరుపుతల్లు శివారు పెదతోటవద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
19.	కె. పి. పాలెం వద్ద కమ్యూనిటీ సైక్లోను షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
20.	ఎల్. బి. చెర్లశివారు మోడి వద్ద కమ్యూనిటీ సైక్లోన్ షెల్టరు నిర్మాణము.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
21.	సోమవరప్పాడు నుండి వేగవరం వరకు రోడ్డు వకు ప్రత్యేక మరామతులు.	0.70	1750	ఎల్.ఎస్	„	50—00	1—50
22.	అడ్లలంక కాలువరోడ్డుకు 1వ రీచిలో ప్రత్యేక మరామతులు చేయుట.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
23.	చింతలపూడి నుండి రానికంపాడురోడ్డు 1వ రీచివరకు రోడ్డుకు ప్రత్యేక మరామతులు చేయుట.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
24.	—డిటో— —డిటో— 2వ రీచి	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
25.	12/3 ఇ. సి. రోడ్ నుండి 1/6 డి. టి. రోడ్ వరకు రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
26.	జీలకర్రగూడెం నుండి కె. కోట వరకు గల రోడ్డువకు ప్రత్యేక మరామతులు.	0.70	1750	ఎల్.ఎస్	„	50—00	1—50
27.	కుంచనపల్లి నుండి మాధవరం (వయా) ఇటికంగుంట వరకు 1వ రీచిలో రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
28.	జి. కొత్తపల్లి నుండి అప్పారావుపేట వరకు 1వ రీచిలో రోడ్డుకు మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
29.	కొండ్రపోలు నిమ్మాత్రశయం నుండి పట్టెం పాలెం (వయా) పుల్లాయగూడెం వరకు గల రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
30.	పల్లజెర్ల నుండి లక్ష్మీనగర్ (వయా) మారెళ్లమూడి రోడ్డుకు 1వ రీచిలో ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
31.	యు. పి. రోడ్‌కు పండువ్వ (వయా) అర్జవరం రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
32.	కె. పెంటపాడు నుండి వెస్ట్ విప్రరు రోడ్డుకు 1వరీచిలో ప్రత్యేక మరామతులు	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
33.	—డిటో— —డిటో— 2వ రీచి	1.00	2500	ఎల్.ఎస్.	„	50—00	1—50
34.	ఇరగవరం నుండి అర్జునుడు పాలెం రోడ్డుకు 1వ రీచిలో ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
35.	—డిటో— —డిటో— 2వ రీచి	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
36.	—డిటో— —డిటో— 3వ రీచి	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
37.	దేవరపల్లి నుండి పల్లంట్ల వరకు రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	0.70	1750	ఎల్.ఎస్	„	50—00	1—50
38.	ఐ. పంగిడి నుండి అన్నదేవరపేట వరకు గల రోడ్డుకు ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
39.	గొరీపట్టం నుండి ధర్మవరం వరకు గల రోడ్డు 1వ రీచిలో ప్రత్యేకమరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
40.	తాగల్లు నుండి దుద్దుకూరు (వయా) లక్ష్మీపురం రోడ్డు 1వ రీచిలో ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
41.	—డిటో— —డిటో— 2వ రీచి	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
42.	ఇంపకుర్రు నుండి సిద్ధాంతంవరకు గలరోడ్డు వకు 1వరీచిలో ప్రత్యేక మరామతులు.	1.00	2500	ఎల్.ఎస్	„	50—00	1—50
43.	—డిటో— —డిటో— 2వ రీచి	1.00	2500	ఎ

ఇది నారీ దృక్పథం

విషచక్రం-2

స్త్రీల ప్రతిభత్తి సమానహక్కుల పోరాటాలు జరుగుతున్న సందర్భాలలో పనిచేసే మహిళల హక్కులు, ఇంటిపని అన్న విషయాలని ఎవరూ అంతర్శద్దగా పట్టించుకున్నట్టు కన్పించదు. సినిమాలలో స్త్రీలు లాగే ఇవీ అయితే గొడవే లేక పోను. ఎందుకంటారా? అక్కడ ఒక్కస్త్రీ అలా నిలబడకల్గటానికి పో పదిమంది స్వేచ్ఛకోరని, లేదా వాంఛించని స్త్రీలు తలొగ్గి పనిచేస్తూన్నారు. పరిస్థితి మారి ఇప్పుడిప్పుడే ఇంటిపని ఉద్యోగినులు బాధలు కాస్త పట్టించుకుంటున్నట్టు కన్పిస్తూంది. ప్రపంచం మొత్తంమీదే సమస్యగా తయారైంది, ఇంటిపని ఎవరు చేయాలన్నది. ఇంటిపని ఆడవాళ్లదేనని మాగవాళ్లతోపాటు కొంత ఆడవాళ్లూ నమ్మేవాళ్లు వుంటున్నారు. దీనికి కారణం ఆడ—మగ పిల్లల మధ్య తేడా చూపించడమే. అలా అంటే పెంచేది ఆడవాళ్లే కదా అంటారు. కాని అలా స్వేచ్ఛాయుత వాతావరణంలో తన పిల్లల్ని పెంచుకోవాలంటే ఆ తల్లికే కాస్త స్వేచ్ఛ వుండాలి. ఆ స్వేచ్ఛ కావాలంటే పూర్తిగా ఆధారపడే బ్రతికే జీవి కాకూడదు. కాని ఇదెలా సాధ్యం?

ఇంటిపని ఆడవారిదన్న నమ్మకంగట్టిగా ఉండటంవల్లే—సమాన హక్కుల పోరాటాలలో ఇది అంతగా ప్రాతిధ్యం వహించలేదు. నిజమే "సమానమైన పనికి సమానమైన వేతనం" సమానమైన ఉద్యోగావకాశాలూ ప్రమోషన్ అవకాశాలూ "స్త్రీలకు, పురుషులకు ప్రత్యేకం" అనే మాటకు స్వస్తి పల్కడమూ, ఏ ఏ రంగాలలోనైనా స్త్రీలకు ప్రవేశార్హత లేక పోతే అది కూడా ఇప్పుడు తొలగిపోడమూ జరుగుతున్నాయి. ఎక్కడ పూర్వం అవకాశాలు లేవో అక్కడక్కడంతా స్త్రీలు కూడా పనిచేయడానికి అనువుగా చూసుకునే కేంద్రాలూ త్రిబిలు నెలకొల్పబడుతూ వున్నాయి. దీనివల్ల ఉద్యోగినులు అలవారికి సదుపాయాలు ఎక్కువ కావడమూ, ఉద్యోగాలు లేనివారికి అవకాశాలు ఎక్కువ కావడమూ జరుగుతోంది. ఇది ఉద్యోగాలిచ్చేవారికి కూడా మంచిదే. వారికీ 'లేబరు' బలం పెరుగుతుంది. ఇన్నాళ్లూ కట్టెవడిసినట్టు వుండిపోవలసి వచ్చిన వారికీ సదుపాయాలు ఆర్థిక ప్రయోజనాన్ని సమకూరుస్తాయి. అవడంలో సందేహం లేదు.

ఇటువంటి బంగారు అవకాశాలు కళ్లనుందు కనబడుతున్నప్పుడే, 'నిను గెత్తించే' ఇంటిపనిలోనే ఆడది ఎంటుకు కూరుకుపోవాలన్న ఆలోచనలు తరతేత్తాయి. ఆడది ఉద్యోగానికి దిగి ఈ ఇంటిపని ఎప్పుడు చేస్తూంది? తానో మగవాడైతే, హాయిగా శ్రీగా విశ్రాంతిగా గడిపే కాలంలో చేస్తూందన్నమాట. దీన్నిబట్టే వచ్చిందేమో, ఆడవాళ్లకు పని తెమలదన్నమాట. అవును ఎలా తెములుతుంది? అటు ఉద్యోగం మగవాడితో సమానంగా చేసి వచ్చి, ఇటు ఉద్యోగంకంటే ఎక్కువ అనిపించే ఇంటిపనితో సతమత మయి పోతూంటే, పని తెమలడం అనేది వుండదు. నిజాని కీమాట మన గ్రామీణ వనితల పట్ల అక్షరాలా వర్తిస్తుంది. అనడం అబద్ధం కానేకాదు.

యునైటెడ్ నేషన్సువారి రిపోర్టులో ఈ గ్రామీణ వనితల పని గురించి చదివితే చాలా బాధాకరంగా తోస్తుంది. "అంతు లేని పనిని గంటల తరబడిచేస్తూ గ్రామీణ స్త్రీ తెలవారకుండాలేస్తూ బాగా పొద్దు పోయేదాకా చేస్తూనే వుంటుంది. నిజానికి విశ్రాంతి అనేదే ఎరుగని ఈమె కుటుంబానికి కంతటికీ వెట్టిచాకిరీ చేస్తుంది. ఆమె దొక బానిస బ్రతుకే క్రుంగతీసేసి ఆపని ఆత్మార్పణలాంటిది. కాని ఆ కుటుంబ సభ్యులుగాని, ఆ కుటుంబంలోని పురుషులు గాని ఈ సంగతి గ్రహించ లేరంటారా? గ్రహిస్తారు. కాని, 'ఆడది ఇంటిపని చేయడంలో అతిశయం ఏముంది?" అనుకుంటారా తనవాళ్లకి వండి వడ్డేయడం, తనపిల్లలని కనిసాకడం, తన కుటుంబపు పోషణకి తావత్రయ పడ్డంలో వింతేముంది అనుకుంటారు!

గ్రామీణ వాతావరణాన్ని శోభాయమానంగా సృష్టిస్తారు. గ్రామీణ వనితని ఒంపుసొంపుల ప్రదర్శనకు చక్కగా వాడుకుంటారు, నెత్తిన ఏ గడ్డి గంపో కర్రల మోపో పెట్టి కాని నిజజీవితంలో గ్రామీణ మహిళ పాలానికీ ఇంటికీ బానిస. మగ కూలీతో సరిసమానంగా పొలంపనులు చేసినా ఆమెకి ఇప్పటికీ కూలి తక్కువే. అలాగే గిరిజన వనితలలో కూడా ఇలాంటి అర్థికమైన దోపిడీ జరిగిపోతున్నా ఇంటి పనికి చేయూత వుండదామెకి. అది అడిగి తెలుసుకోకల ధైర్యం రాలేదామెకి.

-కె. రామలక్ష్మి



ఇంటింటా చెట్లునాటే కార్యక్రమం జయప్రదం చేయాలని మంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, సెప్టెంబర్ 10: ఇంటింటా చెట్లు నాటే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరుతూ రాష్ట్ర అటవీశాఖ మంత్రి శ్రీ నిజాంపురి ఈ క్రింది సందేశం ఇచ్చారు:—

"రేపటి నుండి మనం ఒక వరం రోజులపాటు ఇంటింటా చెట్లు నాటే బృహత్తర కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించ బోతున్నాం. యీనివాదం లోని భావం ప్రతి ఇంట ఆవరణలో కనిపించ ఒకమొక్క నాటినన గ్రామాల్ని, పట్టణాల్ని, మన పరిసరాల్ని సుందరవనాలుగా తీర్చిదిద్దుకొని చెట్లద్వారా లభించు ఆదాయాన్ని పొందడమే.

చెట్లు నాటే కార్యక్రమాన్ని యింతకాలం ప్రభుత్వ అధ్వర్యంలో వనమహోత్సవాల పేరిట ప్రారంభించి జరుపుకొంటున్నాము. కాలక్రమేణ అది ఒక దాంపన ప్రాయంగా మారింది. ఏవో కొన్ని మొక్కలు రహదార్లవెంట, ప్రభుత్వ, ప్రయివేటు రంగ పరిశ్రమల ప్రాంతాలలో నాటుతున్నాం. కానితగు విధమైన శ్రద్ధాసక్తులు లేకపోవటవల్ల మొక్కలు కొద్దికాలంలోనే ఎండిపోతున్నాయి. అందువలన మనకు పద్ధతిలో, చిత్తశుద్ధి దీప్తముగా, ప్రజలలో ఉత్సాహము కల్గించి ప్రజలందరూ యీ బృహత్తర కృషిలో భాగస్వాములు కావాలనే ఆశయంతోనే యీ ఇంటింటా చెట్లునాటే కార్యక్రమం రూపొందించబడింది.

"అనాదిగా మానవుడు తనగృహ సంబంధమైన కలప, వంట చెరుకు, వ్యవసాయ పనిముట్లకు అడవులపై ఆధార పడినాడు. కాని యీనాడు విస్తరిస్తున్న పట్టణాలకు, పల్లెలకు, పెరుగుతున్న జనాభకు అవసరమైన మేరకు కలప, వంట చెరుకు తదితర నిత్యావసరాలకు మన అటవీ సంపద చాలక, రోజు రోజుకూ క్షీణిస్తూ వుంటే, పీటభరణ ఆకాశాని కెగ ద్రాకుతున్నాయి. సామాన్యుల వంట చెరుకు నిమిత్తం చాలా పెద్ద మొత్తాలలో తమ ఆదాయాన్ని ఖర్చు చేయాల్సి వస్తున్నది. పేద, బలహీన వర్గాల ప్రజలు గృహ నిర్మాణానికి కావలసిన వ్యవసాయ పని ముట్లకు కలప కావాలి. భూసారాన్ని అధికం చేసుకోటానికి వచ్చి ఆకుఎరువు, పశువులకు మేత, మొదలగు ఎన్నో అవసరాలకు చెట్లు అవసరం. జాతీయ అటవీసంపద సంఘం వారి సూచన మేరకు 6వ ప్రణాళిక ఆ తదుపరి ప్రణాళికలలో సామాజిక అటవీ పథకమునకు అత్యంత ప్రాధాన్యం యిచ్చారు. ఈ కార్యక్రమం క్రింద వంట చెరుకు, తెలికపాట కలప, పశుగ్రాసం, వంట పాత్రలు మొదలగునవి ప్రధానంగా చేపట్టడం జరుగుతుంది.

"వాగరికత పెరిగిన కొద్దీ అటవీ సంపదను ముఖ్యంగా కలపను పారిశ్రామిక మరియు వర్తకార్థముగా వాడుకొనుచున్నాము. కాగితం, అగ్గి పెట్టెలు, ప్లైవుడ్, మొదలగు అనేక పరిశ్రమలకు వెదురు, కలప వాడుతున్నాం. తెలికపాట కలపతో పరకలు, దువ్వెనలు బొమ్మలు, వెదురు బుట్టలు, మొదగునవి కూడా తయారు చేసుకొంటున్నారు. మన అటవీ సంపదను వేగ పరిశ్రమం వల్ల చాలా మనకు నిత్యావసరమైన వంట చెరుకు, గృహ సంబంధమైన కలపను సామాజిక అటవీ పథకము క్రింద పెంచుకొని స్వయం సమృద్ధిని సాధించాలి.

"ముఖ్యంగా మనది వ్యవసాయిక రాష్ట్రం. రైతు ఆర్థికమును బలపడి నప్పుడే మనం యితర రంగాలలో అభివృద్ధి చెందుతాయి పూర్వపు వ్యవసాయ పద్ధతులకు నేట నవీన వ్యవసాయ పద్ధతులకు ఎంత లేదావుంది రైతు కేవలం వ్యవసాయం మీదనే కాక పెడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, పట్టు పెంపకంతో పాటు చెట్ల పెంపకంద్వారా కూడా కొంత అధిక ఆదాయాన్ని పొందవచ్చు. మన రైతులలో అధికశాతం కిన్నరకారు రైతులే వీరికి తోడు వ్యవసాయం మీద ఆధారపడి లక్షలాది వ్యవసాయం కూలీలు వున్నారు. వీరందరికి సంవత్సరమంతటా పని లభించక పోవటం వలన వారుతగిన ఆదాయం లేక వీరందరికానికి గురవుతున్నారు. అటువంటవారికి చెట్లపెంపకం, తద్వారా లభించే అదనపుఆదాయం, మన ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకొనానికి ఎంత సహాయపడగలవు

"అనాదిగా మనవారు తమ గృహ సంబంధమైన కలప, వంట చెరుకు, వ్యవసాయ పనిముట్లకు అడవులపై ఆధారపడినాడు. కాని యీనాడు విస్తరిస్తున్న పట్టణాలకు, పల్లెలకు, పెరుగుతున్న జనాభకు అవసరమైన మేరకు కలప, వంట చెరుకు తదితర నిత్యావసరాలకు మన అటవీ సంపద చాలక, రోజు రోజుకూ క్షీణిస్తూ వుంటే, పీటభరణ ఆకాశాని కెగ ద్రాకుతున్నాయి. సామాన్యుల వంట చెరుకు నిమిత్తం చాలా పెద్ద మొత్తాలలో తమ ఆదాయాన్ని ఖర్చు చేయాల్సి వస్తున్నది. పేద, బలహీన వర్గాల ప్రజలు గృహ నిర్మాణానికి కావలసిన వ్యవసాయ పని ముట్లకు కలప కావాలి. భూసారాన్ని అధికం చేసుకొటానికి వచ్చి ఆకుఎరువు, పశువులకు మేత, మొదలగు ఎన్నో అవసరాలకు చెట్లు అవసరం. జాతీయ అటవీసంపద సంఘం వారి సూచన మేరకు 6వ ప్రణాళిక ఆ తదుపరి ప్రణాళికలలో సామాజిక అటవీ పథకమునకు అత్యంత ప్రాధాన్యం యిచ్చారు. ఈ కార్యక్రమం క్రింద వంట చెరుకు, తెలికపాట కలప, పశుగ్రాసం, వంట పాత్రలు మొదలగునవి ప్రధానంగా చేపట్టడం జరుగుతుంది.

"వాగరికత పెరిగిన కొద్దీ అటవీ సంపదను ముఖ్యంగా కలపను పారిశ్రామిక మరియు వర్తకార్థముగా వాడుకొనుచున్నాము. కాగితం, అగ్గి పెట్టెలు, ప్లైవుడ్, మొదలగు అనేక పరిశ్రమలకు వెదురు, కలప వాడుతున్నాం. తెలికపాట కలపతో పరకలు, దువ్వెనలు బొమ్మలు, వెదురు బుట్టలు, మొదగునవి కూడా తయారు చేసుకొంటున్నారు. మన అటవీ సంపదను వేగ పరిశ్రమం వల్ల చాలా మనకు నిత్యావసరమైన వంట చెరుకు, గృహ సంబంధమైన కలపను సామాజిక అటవీ పథకము క్రింద పెంచుకొని స్వయం సమృద్ధిని సాధించాలి.

"ముఖ్యంగా మనది వ్యవసాయిక రాష్ట్రం. రైతు ఆర్థికమును బలపడి నప్పుడే మనం యితర రంగాలలో అభివృద్ధి చెందుతాయి పూర్వపు వ్యవసాయ పద్ధతులకు నేట నవీన వ్యవసాయ పద్ధతులకు ఎంత లేదావుంది రైతు కేవలం వ్యవసాయం మీదనే కాక పెడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, పట్టు పెంపకంతో పాటు చెట్ల పెంపకంద్వారా కూడా కొంత అధిక ఆదాయాన్ని పొందవచ్చు. మన రైతులలో అధికశాతం కిన్నరకారు రైతులే వీరికి తోడు వ్యవసాయం మీద ఆధారపడి లక్షలాది వ్యవసాయం కూలీలు వున్నారు. వీరందరికి సంవత్సరమంతటా పని లభించక పోవటం వలన వారుతగిన ఆదాయం లేక వీరందరికానికి గురవుతున్నారు. అటువంటవారికి చెట్లపెంపకం, తద్వారా లభించే అదనపుఆదాయం, మన ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకొనానికి ఎంత సహాయపడగలవు

"ప్లైవుడ్, మొదలగు అనేక పరిశ్రమలకు వెదురు, కలప వాడుతున్నాం. తెలికపాట కలపతో పరకలు, దువ్వెనల బొమ్మలు, వెదురు బుట్టలు, మొదగునవి కూడా తయారు చేసుకొంటున్నారు. మన అటవీ సంపదను వేగ పరిశ్రమం వల్ల చాలా మనకు నిత్యావసరమైన వంట చెరుకు, గృహ సంబంధమైన కలపను సామాజిక అటవీ పథకము క్రింద పెంచుకొని స్వయం సమృద్ధిని సాధించాలి.

"ముఖ్యంగా మనది వ్యవసాయిక రాష్ట్రం. రైతు ఆర్థికమును బలపడి నప్పుడే మనం యితర రంగాలలో అభివృద్ధి చెందుతాయి పూర్వపు వ్యవసాయ పద్ధతులకు నేట నవీన వ్యవసాయ పద్ధతులకు ఎంత లేదావుంది రైతు కేవలం వ్యవసాయం మీదనే కాక పెడిపరిశ్రమ, కోళ్ల పరిశ్రమ, పట్టు పెంపకంతో పాటు చెట్ల పెంపకంద్వారా కూడా కొంత అధిక ఆదాయాన్ని పొందవచ్చు. మన రైతులలో అధికశాతం కిన్నరకారు రైతులే వీరికి తోడు వ్యవసాయం మీద ఆధారపడి లక్షలాది వ్యవసాయం కూలీలు వున్నారు. వీరందరికి సంవత్సరమంతటా పని లభించక పోవటం వలన వారుతగిన ఆదాయం లేక వీరందరికానికి గురవుతున్నారు. అటువంటవారికి చెట్లపెంపకం, తద్వారా లభించే అదనపుఆదాయం, మన ఆర్థిక పరిస్థితి మెరుగు పరచుకొనానికి ఎంత సహాయపడగలవు

ఇటీవల రవీంద్ర భారతిలో ఆప్కా స్వాబ్రిక్స్‌వారి సహకారంతో డోయానా అంతర్జాతీయ కళ్బుల్స్ యాక్షన్ ప్రదర్శన, సౌందర్య ప్రదర్శన పోటీని నిర్వహించింది. ఈ అందాల పోటీలో మిస్ హైదరాబాదుగా ఎన్నికయిన కిరీటధారిణి కుమారి దీప్తిఘటికీకి స్వప్నసుందరి బిరుదు ప్రదానాన్ని అందిస్తున్న ముఖ్య అతిథి టి. సుబ్బరామిరెడ్డిని, మధ్య శ్రీ టాకూర్ హరిప్రసాద్‌ని చిత్రంలో చూడవచ్చు.

చేతులు

"చేతులు"—ఈ టాపిక్ గురించిరాద్దామనిఆలోచిస్తూ అప్పుడే కలంపట్టిన నన్నుచూచి మా మిత్రుడు శాస్త్రి, "మాదు బ్రదర్! వో యాబైవుంటే అప్పివ్వు. నిన్నడగాలంటే సిగ్గుతో చచ్చిపోతున్నా.చేతికి ఎముకలేకుండా ఆచేత్తోటే ఎంతోమందికి దానధర్మాలు చేసి మానాన్న వా చేతికి చిప్ప యిచ్చాడు. చేతిలో తడి ఆరిపోయింది. ఆచేతి మీదుగా నడచిన సంసారం చేయిదాటిపోవటంతో ఈనాడు చేయి చాచవలసిన దుర్గతి పట్టింది. ఇప్పటికే ఎన్నోసార్లు నీముందు చేయి చాచాను. ఈ ఒక్కసారి చేయికాయి బ్రదర్!" శాస్త్రి అభ్యర్థనకు నాకు జాలివేసింది. ముందటినుంచి శాస్త్రి కుటుంబము చేయి చాచిన ప్రతిఒక్కరికీ లేదనకుండా దాన ధర్మాలతో లస్త్రిని కరిగించాడు వాళ్ల నాన్న. ఈ దయనీయస్థితి చేతులారా చేసుకున్నదే. చివరకు చేతులు నెత్తి మీదకు వచ్చాయి. చేతిలో తడి ఆరిన తర్వాత శాస్త్రి అడ్డమైన వాళ్ల చేతులు (కాళ్లు) పట్టుకుంటుంటే నాకు జాలిగానే వుంది. నాకు యిలా సాయం చేయాలంటే బాధగానే వుంది. చేతి చిలుము వదలకొట్టుకొని నేనూ ఒకనాటికి ఆ స్థితికి చేరనని నమ్మకమేమిటి? ఈచేతి చమురు భాగవతం ఎన్నాళ్లు? అందుకే శాస్త్రికి నా ఆశక్తతను చెప్పడించాను. శాస్త్రి విషాదవదనంతో నిష్క్రమిస్తున్నా, ఈసారి చెయ్యివ్వలేనందుకు బాధ పడ్డాను. నిజానికి నా దగ్గర యాబై రూపాయలు లేక పోలేదు. వో మిత్రుడు పెళ్లి బహుమతికి రిజర్వు చేసిన డబ్బది.

పెళ్లంటే పాణిగ్రహణం కదా! వధువు చెయ్యి వరుడు పుచ్చుకుని ఎంచక్కా జీవితాంతం కలసిమెలసి వుంటానని హామీ యివ్వడమన్నమాట.వోచేత్తో బహుమతితో స్టైల్‌గా పెళ్లికి వెళ్లాను. పెళ్లిపీటల మీదకు వధూవరులు విచ్చేశారు. అంతలో పెళ్లి పందిట్లో పిడుగులాంటి వార్త దావానలం వ్యాపించింది. వధువు తండ్రికి సమయానికి కట్నం డబ్బులు ఎడ్జెస్టు కాలేదట. ఆయనకు చేతులు అడటంలేదు. ఒక అయ్యచేతిలో కూతుర్ని పెట్టి, బాధ్యత తీర్చుకుందామనుకున్నాడు. వియ్యంకుడి దగ్గరకు వెళ్లి, "బావా! ఇవి చేతులు కాదనుకో. సమయానికి డబ్బు చేతికి రాలేదు. ఈ పెళ్లయిన తర్వాత కట్నం డబ్బు వుప్పుల్లో పెట్టి అప్పజెప్పరాం "పెళ్లికొడుకు తండ్రి అగ్గిమీద గుగ్గిలంలా మారిపోయాడు. ఈ సంబంధానికి చేతులుకడుక్కున్నానన్నాడు. ఇంకా ఏదేదో అన్నాడు. ఇంతలో వధువు మెడలో వరుడు తాళికట్టేసి ఒకరి చేతి కీలుబొమ్మకానని వరుడు నిరూపించి ఆ సన్నివేశానికి కొసమెరుపు చూపించాడు. కథ సుఖాంతమైనందుకు ఆ భగవంతునికి చేతులెత్తి నమస్కరించాను.

ఆలోజీ ఆఫీసులో వో ముఖ్యమైన పని గురుత్తుకొచ్చి ఆ సీటు గుమాస్తా దగ్గరకు వెళ్తే ఆ పెద్దమనిషికి చెయ్యి తడపందే, పని జరగదని తెలిసిజేబులో చెయ్యి పెట్టి చూస్తే, ఇంకేముంది బస్సులో చెయ్యివాటంగాడి చేతిలో నా పర్సు బజ్జై పోయింది. ఆహా చెయ్యి మహాత్మ్యం! ప్రపంచంలో ఎన్ని చేతులున్నాయి. కొన్ని చల్లని చేతులు, మెత్తన చేతులు, కొన్ని ఎప్పుడు ఇతరుల నెత్తిన చేతులు పెడతామనే చేతులు. కొన్నికొన్ని పనులలో ఆరితేరిన చేతులు. ఎన్నిన్ని చేతులు.... అవి చేసే చేతులు. పో పోట్స్ ఆఫ్ టు చేతులు!

-గుంటి పుండరీకాక్షయ్య

గంటల పంచాంగం

1978 సెప్టెంబరు 11 సోమవారం శ్రీ కాళయుక్తనామ సం. భాద్రపద శుద్ధ నవమి సా. 5—35, మూల సా. 6—24, వర్జ్యం సా. 4—54 ల 6—24 కు, వర్జ్యం రా. 3—15 ల 4—44 కు.

1978 సెప్టెంబర్ 12 మంగళవారం శుద్ధ దశమి వ. 2—59, పూ. షా. సా. 4—34, వర్జ్యం రా. 11—52 ల 1—20 కు.

మనసినిమాలు

హీరో, విలన్‌ల పెండ్లిండ్ల తేడా

రు. 10 బహుమతి పొందిన రచన

మన చిత్రాలలో హీరో, హీరోయిన్ని చేసుకొనే పెండ్లికైతే, పురోహితులు "మాంగల్యం తంతునా" అనే మంత్రంతో పూర్తి చేస్తారు. కాని అదే చిత్రంలో విలన్‌హీరోయిన్ని బలవంతంగా చేసుకొనే పెండ్లికైతే, 'ఏ ఫిష్టర్‌పూజనుండి ప్రారంభిస్తారు.ఈలోగ హీరోవచ్చి విలన్ని నాలుగు తన్నాలిగా మరి.

చన్నాపురెడ్డి వెంకటరమణారావు, ప్రీదర్శ వీధి, పెద్దాపురం (తూ. గో)

దినఫలం

11-9-78 సోమవారం

శుభ సం. 1900 భాద్రపద మాసం 20

మేషం : మీ కార్యక్రమాల్లో అనుకూలమైన మార్పులు వస్తాయి. వృత్తిలో ఆదాయం బాగుంటుంది.

వృషభం : మీ ప్రయత్నాలకు అటుకాలు వస్తాయి. ఆరోగ్యం బాగుండదు. చికాకులు ఏర్పడతాయి.

మిథునం : ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. కుటుంబ సంతోషం లభిస్తుంది.

కర్కాటకం : అనవసరమైన సంబంధాలు కలుగుతాయి. సాటివారితో వాదప్రతివాదాలు తగవు.

సింహం : వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. ఆరోగ్యం బాగుంటుంది. మిత్రుల సహాయం లభిస్తుంది.

కన్య : మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. బంధుమిత్రులను కిల్సుకొంటారు.

తుల : వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి.

వృశ్చికం : సాహిత్య కళారంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి.

ధనుస్సు : అన్ని వ్యవహారాలు అనుకూలంగా ఉంటాయి. వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి.

మకరం : చికాకులకు గురికాగలరు. ఆరోగ్యం బాగుండదు. అధిక వ్యయం జరుగుతుంది.

కుంభం : రావలసిన డబ్బు అందుతుంది. మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది.

మీనం : ప్రయోజనంగల పరిచయాలు ఏర్పడతాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది.

-మహేష్.



(ఈ క్రింది 'మావూరి సమస్యలు' పంపినవా రందరికీ ఒక నెలరోజుల పాటు ఆంధ్రపత్రికే పంపుతాము. సొంకాన్ని బట్టి విజయవాడ — హైదరాబాదు ఎడిషన్‌లలో ఏదో ఒకటి పంపగలము. ఈ సమస్య పోస్టుకార్డుల పయిన మాత్రమే వ్రాసి పంపవలయును.)

మోదుగులమల్లేపల్లిలో...

...1500 మంది జనం ఉంటారు. రోడ్డు సౌకర్యం, వ్యవసాయానికి కరెంటు లేవు ఇక్కడివారికి.

వి. రహీంఖాదర్, కృష్ణశర్మ కుమారుడు, మోదుగులమల్లేపల్లి, కురవల్లిపోస్టు, వయా చింతపల్లి, దేవరకొండ తాలూకా, (నల్గొండ)

బస్సు సౌకర్యంలేదు

మా వూరికి బస్సు సర్వీసులేదు

గొడవర్తి శ్రీమన్నారాయణ. రాఘవాచార్యులుగారి కుమారుడు, ఏడిద సీతానగరం, ఆలమూరు తాలూకా (తూ. గో.)

ఏ.వీ.లేవు

ఎలిమెంటరీ స్కూలుకు భవనం లేదు. రిగ్గు పనినేయడు. కె. పి. కెనాల్ నీటి పారుదల సౌకర్యంలేదు. పొయిలానా లేదు. కరెంటులేదు. రోడ్డులేదు మా వూరికి. కె కృష్ణారెడ్డి, బాలబగు వూరు, వయా పిన్నపసుపల, జమ్మలమడుగు తాలూకా (కడప)

డక్కా, సెప్టెంబరు 10: అస్సోయి బాంగ్లాదేశ్‌లో ఒక శిబిరంలో దమనకాండకు దిగిన బర్మా శరణార్థుల సంఖ్యపై భద్రతాదళం కాల్పులు జరుపగా 8 మంది మరణించారు. 6 గురు గాయపడ్డారు. ఆ సంఘం ఆయుధాలతో భద్రతా దళంపై దాడిచేసి పెక్కుమందిని గాయపరచినమీదట కాల్పులు జరిగాయి. ఇప్పుడు పరిస్థితిమామూలుకు వచ్చింది.

గద్వాలలో దేవాదాయమంత్రి

దేవాదాయశాఖ మంత్రి శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ గజానన మహోత్సవములలో పాల్గొన్నారు. వారు మార్కండేయ దేవాలయం, గంజపేటలో తిరుమల శ్రీలక్ష్మీ వెంకటేశ్వర రామాంజనేయ దేవాలయము దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించినారు. కృష్ణమందిరములో ఏర్పాటు చేసిన గజ నవ మహోత్సవములో ప్రసంగించారు.

సూర్యాపేట సమితిలో అప్రోచ్ రోడ్ల నిర్మాణం

నల్గొండ జిల్లా సూర్యాపేట సమితిలో బిరిగూడెం, రామన్నగూడెం, రాఘవాపురం గ్రామాల వద్ద "పనికి ఆహారం" పథకం క్రింద నిర్మించిన అప్రోచ్ రోడ్లకు మంత్రి శ్రీ అగిశం నీరప్ప ఈనెల 2వ తేదీన ప్రారంభోత్సవం గావించారు. నీపురు, రాఘవాపురం అలో బహిరంగ సభలు జరిగాయి. మంత్రి శ్రీ బాగారెడ్డి మాట్లాడుతూ నీపురు గ్రామానికి రక్షిత నీటిసరఫరా మంజూరు చేస్తానని హామీ నిచ్చారు. శ్రీమతి ఇందిరా గాంధి నిధానాల ననుసరించి బలహీనవర్గాలకు ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించబడగలవని చెప్పారు. శ్రీ బి. జానయ్య, శ్రీ వై. యాదయ్య గీత పనివారల సహకార సంఘాల రైతుపెన్సుల పునరుద్ధరణ గడువు ఈనెల 20 దాకా పొడిగించాలని కోరారు. శ్రీ శర్మ శ్రీ పాండు, శాసనసభ్యులు శ్రీ పరంధాములు, జి. మోహనరెడ్డి, కె. పాపయ్య, ఎం. నరసయ్య, రంగారెడ్డి ప్రసంగించారు. శ్రీ కె. రామకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ కె. వెంకటరెడ్డి వందన మర్పించారు.

నల్గొండ టౌన్‌లో కామ్రేడ్ కమ్యూనిస్టుల సత్యాగ్రహం

నల్గొండ టౌన్‌లో కార్యాలయం ఎదుట టౌన్‌లో కమ్యూనిస్టుపార్టీ సహాయ కార్యదర్శి శ్రీ గుండారపుసాలే, శ్రీయుతులు వర్లపల్లి రంగారెడ్డి, కొత్త వెంకటాచారి, వనేందర్ రెడ్డి రాయిరక్షాల 40 మంది కార్యకర్తలు గత గురువారం సత్యాగ్రహం చేశారు. పార్టీ జిల్లా కమిటీ సమితి పిలుపునందుకొని వీరీ పని చేశారు.

ఈ సత్యాగ్రహాలు ఎవరినీ కార్యాలయంలో ప్రవేశించ నివ్వలేదు. ఉదయమే ఆఫీసుకు వెళ్లిన వారుకూడా మధ్యాహ్నం ఇళ్లకు వెళ్లిపోయారు. పికెటింగు ప్రశాంతంగా జరిగింది.

నారాయణ జ్యోతి మిత్రమండలి రజతోత్సవాలు

కరీంనగర్ సారస్వత జ్యోతి మిత్రమండలి రజతోత్సవాలను ఈ నెల 2 న సాంకేతిక విద్యామంత్రి శ్రీ టి. హయగ్రీవ చారి ఇక్కడి జిల్లా పరిషత్ కమిటీ హాలులో ప్రారంభించారు. ఈ ఉత్సవాల ప్రారంభ సూచకంగా 25 జ్యోతులను ఆయన వెలిగించారు.

మండలి సొంత భవనం నిర్మించుకుపోడానికు భూమిపూజ కల్పించి తద్వారగలవని మంత్రి హామీ ఇచ్చారు. పార్లమెంటుసభ్యులు శ్రీ ఎం. సత్యనారాయణరావు సభకు అధ్యక్షత వహించారు. మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ సజ్జన సత్యనారాయణ 25 సంవత్సరాల మండలి నివేదిక సమర్పించారు. స్వాగత సమితి వర్గపు మండలి ఉపాధ్యక్షుడు శ్రీ బి. రామస్వామి మంత్రికి, సహాయ కార్యదర్శి శ్రీ ఎం. వి. నరసింహారావు శ్రీ సత్యనారాయణరావు(ఎం.పి.) కృతజ్ఞతా పత్రాలు సమర్పించారు. జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాల, హోమియోపతి వైద్య కళాశాల నెలకొల్పాలని కోరారు.

ప్రముఖ రచయిత్రి శ్రీమతి వీణ రచించిన "కల్యాణవీణ" అను నవలను శ్రీ వెంకట్రామారావుకు అంకితం ఇవ్వగా మంత్రి శ్రీ హయగ్రీవాచారి ఆవిష్కరించారు. శ్రీ ఎస్. వెంకట్రాద్రి రచించిన "వేంకట్రాద్రి శతకాన్ని" కూడా వెంకట్రామారావుకే అంకితం చేశారు. కళాకర్త శ్రీ పి. కమలేశ్వరరావు ఆ గ్రంథాన్ని ఆవిష్కరించారు. రచయిత్రికి, రచయితకు నూతన వస్త్రాలు బహూకరించారు.

చిత్రసమీక్ష:

శ్రీరామపట్టాభిషేకం

తెలుగు చలనచిత్ర రంగంలో రావణ బ్రహ్మ పాత్రకు సజీవత్వాన్ని సమకూర్చిన ఘనత రామారావుగారికే దక్కుతుంది. వారి భావాలలో, చేష్టలలో తనది అంటూ ఒక సొంతశైలిని సంతరించుకొని, రావణుని పాత్రకు పరిపూర్ణత్వాన్ని చేకూర్చడానికి యుత్నించిన నటుడు ఆయన.

రామకృష్ణా సినీస్టుడియోస్ పతాకంక్రింద డాక్టర్ ఎన్. టి. రామారావు దర్శకత్వంలో నిర్మితమయిన వర్ణచిత్రం "శ్రీరామపట్టాభిషేకం"లో శ్రీరామచంద్రునిగాను, రావణ బ్రహ్మగాను రామారావు చేసిన అభినయం ప్రేక్షకులకు కనులపండుగ కాగలదు.

చిత్రంలో కథ శ్రీరాముడికి పట్టాభిషేకం చేయడానికి దశరథమహారాజు ఏర్పాట్లు చేయడం, కైకేయి రెండు వరాలు కోరి, రాముని వనవాసానికి పంపడంలో ప్రారంభమవుతుంది.

సీతను అపహరించిన రావణాసురుడిపై, వానరసేన సాయంతో శ్రీరాముడు దాడివెడలి.

రావణుడు అ

సంజయ్ చోప్రాకు అవార్డు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10 : ఇటీవల అక్కడ తన సోదరితో పాటు హత్య చేయబడిన సంజయ్ చోప్రాకు ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు ఛత్రపతి అవార్డులలో ఒకటి లభించింది.

కెప్టెన్ ఎం. ఎం. చోప్రా కుమారుడైన సంజయ్‌చోప్రాకు ఈ అవార్డును ఇవ్వాలని సిఫార్సు చేయాలని రక్షణమంత్రి రక్షణ మంత్రిత్వశాఖను ఆదేశించారు. సంజయ్ చోప్రా తన సోదరి గీత (17 సం.)ను కాపాడటానికి పరాడుతూ ఉన్న సమయంలో హత్య చేయబడ్డారు. అతడు గీత కన్నా రెండేళ్ళు చిన్నవాడు.

రక్షణమంత్రిత్వశాఖ ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకు పౌరులకు మూడు అవార్డులు సిఫార్సు చేయవచ్చును. ఈ అవార్డులలో అశోకచక్ర, కీర్తి చక్ర ఉన్నాయి.

బిల్లా, రంగాలను పట్టుకున్న ఆర్మీ జవాన్లకు కూడా తలా రు. 500 నగదు బహుమతి. ధైర్యసాహసాలు చూపినందుకు 'తగు' అవార్డులు, ప్రమోషన్లు ఇవ్వాలని శ్రీ జగ్జీవనరాం ఉత్తరువు చేశారు.

కెప్టెన్ ఎం. ఎం. చోప్రా కుమార్తె, కుమారుడు హత్య చేయబడిన సందర్భంలో పోలీసులు ఈ ఇద్దరు నేరస్థులకోసం వెదుకుతూ ఉన్న సమయంలో నలుగురు జవాన్లు వారిని పోలీసులకు అప్పగించారు. ఈ జవాన్లు ఒక రైల్లో తమ సహచరులతో పాటు ప్రయాణం చేస్తూ ఉండగా బిల్లా, రంగా ఆపెట్టెలోకి ఎక్కడం, జవాన్లు వారిని పట్టుకుని బంధించడం జరిగింది.

రక్షణమంత్రి ఇట్టి నిర్ణయం తీసుకున్న వెంటనే ఆ విషయమై అధికార ప్రకటన వెలువడింది. ఈ అవార్డులు, ప్రమోషన్లు నలుగురు జవాన్లకు మాత్రమే ఇస్తారో లేక పెట్టెలో ఉన్న వారి సహచరులకు కూడా ఇస్తారో ప్రకటనలో తెల్పబడలేదు. 'అర్హులైన జవాన్లకు' తగు ధైర్యసాహసాల అవార్డులు, తొందరగా ప్రమోషన్లు ఇవ్వడానికి రక్షణమంత్రి తన ఆమోదాన్ని తెలియజేసినట్లు ప్రకటన తెల్పింది.

రైలు పెట్టెలో మొత్తం పన్నెండు గురు జవాన్లు ఉన్నారు. నగదు బహుమతులు వీరందరికీ ఇస్తారని అనుకుంటున్నారు. వీరికి ఈ నగదు బహుమతి చెల్లించడానికి రు. 60,000 ఖర్చవుతుంది.

జవాన్లు రు. 50,000 మొత్తంలో ఇతర అవార్డులను ఇంతకుముందే సంపాదించారు.

హైదరాబాదు, సెప్టెంబరు 10 : ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయ స్నాతకోత్సవం నవంబరు రెండో వారంలో జరుగుతుంది. విశ్వవిద్యాలయ అధ్యక్షుడు శ్రీ కె. సి. అచ్రాం, అభ్యర్థులకు పట్టాలను ప్రదానం చేస్తారు.



ఈ బొమ్మలోనున్న వేమిటని ప్రశ్నిస్తే అగ్గిపెట్టెలతో చేసిన బొమ్మ మేడలనో, మైదానంలో నిలిచివున్న కార్లనో, సముద్రంలో పడవలనో చెపుతారు ఎవరైనా. అయితే ఇవి నిజం మేడలు. ఢిల్లీ మోడల్ టౌనీ వరదకు గురైనప్పుడు విమానంనుంచి తీసిన చిత్రం.

బిల్లా అరెస్టుతో ఢిల్లీ బొంబాయిలలో తిరిగి ప్రశాంతత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 9: బొంబాయి, ఢిల్లీ ప్రజలను గడ గడ లాడించిన బిల్లా, రంగాకుష్‌లు అరెస్ట్ అవడంతో ఈ రెండు నగరాల ప్రజలు హాయిగా గాలి పీల్చుకున్నారు.

నౌకాదళం అధికారి మేజర్ చోప్రా పిల్లరిద్దరూ దారుణంగా హత్య చేయబడిన అనంతరం బిల్లాకు ఆవిరారిని చెరపడం హత్యచేయడం, అలవాటనీ అందువల్ల ప్రజలంతా జాగ్రత్తగా వుండటం మంచిదని పోలీసులు ప్రకటనలు చేశారు. దానితో అడవారు బయటికి రావడానికి భయపడే పరిస్థితి ఏర్పడింది. రాత్రిళ్ళు టాక్సీలకు గిరాకీ తగ్గింది. సినిమాహాళ్లలో జనం పల్చబడ్డారు. ఈ భయోత్పాతమైన వాతావరణం నుంచి నిన్న విముక్తి లభించింది.

ఇంత తెలివిగా అనేక హత్యలు చేసి రెండు సార్లు పోలీసు కస్టడీ నుంచి కూడా తప్పుకున్న బిల్లా ఇట్టే దొరికిపోవడం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది.

ఆగ్రా స్టేషన్ వద్ద కల్కా మెయిల్‌లో ఎక్కారు బిల్లా, అతని అనుచరుడు రంగా కుష్. ఆ ఎక్కేది మరో పెట్టె అయితే తప్పించుకోగలిగేవారేమో. సరా పుండదనే పుద్దేశంతో మిలిటరీ పెట్టె ఎక్కారు. అయితే వీరి ముఖాలు చూడగానే సైనిక సిబ్బందికి అనుమానం వచ్చింది జేబులు కత్తిరించేవారై వుంటారని వీరద్దరూ మేమూ మిలిటరీ వాళ్ళమేనని బుకాయించారు. సైనిక సిబ్బంది అందరికీ ఐడెంటిటీ కార్డు దగ్గిర వుండాలనే విషయం వీరికి తెలీదు. రాంలో కార్డులు లేకేదంటూ ఏవో కుంటి సాకులు చెప్పారు. ఈ లోపల ఘర్షణ జరుగుతూ వుండగా "తియ్యి బయటికి" అని మరాటీలో అన్నాడు. దాని అర్థం కత్తీ పిస్తోలు బయటికి తీసి యుద్ధానికి సిద్ధపడమని అప్పటమాట. అయితే సైనిక సిబ్బంది మెరుపులా మీదపడి వారా పని చేసేలోపలే ఇద్దర్నీ చితకపాదిచి కట్టి పడేశారు.

ఢిల్లీకి చేరుకునేదాకా ఎవరో దొంగల్ని పట్టుకున్నామనుకున్నారే తప్ప సైనిక సిబ్బందికి తాము పట్టుకున్నది పేరుమోసిన హంతకులనని తెలియదు. ఢిల్లీ చేరాక తమను పట్టుకున్న నలుగురిలో ఒక పంజాబీని చూసి, మాచే పంజాబీ. మనం, మనం గొడవ పడకూడదు. మమ్మల్ని వదిలెయ్యండి" అని అడిగాడు బిల్లా. ఆ పప్పులు వుడకలేదు. ఢిల్లీ స్టేషన్‌లో డ్యూటీ ఆఫీసర్ వీరిని చూడగానే గుర్తు పట్టి స్టేషన్‌హౌస్ ఆఫీసర్ శ్రీ కాంత్ ప్రకాశ్ గుప్తాకు విషయం తెలిపారు. శ్రీ గుప్తా ప్రత్యేకించి నప్పుడు ఇద్దరూ మారు పేర్లు ఇచ్చారుగాని బిల్లా నుదుటన వున్న మచ్చవల్ల అతను దొరికిపోయాడు. కారులో పిల్లల్ని ఎత్తుకు పోతూండగా సంజయ్ కత్తితాక్కుని పొడవడం వల్ల అక్కడ గాయం ఏర్పడింది. మారు పేరుతో ఢిల్లీలోని డా. లోహియా హాస్పిటల్‌లో గాయానికి కట్టు కట్టించుకుని ఆగ్రాలో ప్రైవేటు డాక్టర్ చేత కుట్లు విప్పించు కున్నాడు బిల్లా. చనిపోతూ సంజయ్ బిల్లా దొరికిపోడానికి ఆధారమైన గాయాన్ని చేసి అతన్ని పట్టి ఇచ్చినవాడయ్యాడు.

అసలీ పిల్లల దురదృష్టమల్లా ఈ హంతకులు వారికి తారసిల్లడమే. రేడియోస్టేషనుకి ఒక కిలో మీటరు దూరంలోని జి.సి.ఒ. సమీపంలో ఒక డాక్టరు వారిద్దరినీ విడిచి వెళ్లిపోయారు. ఆ తరువాత వారిద్దరూ ఎవరైనా రేడియో స్టేషనుదాకా లిఫ్ట్‌ఇస్తారా అని ఎదురు చూస్తూ వుండగా వారి కర్మ వశాత్తూ ఈ హంతకులు తారస పడ్డారు. పిల్లలు అడగగానే వారిని ఎక్కించుకుని వేగంగా బయలు దేరారు. తోవ మారే సరికి అనుమానం వచ్చి వారు కేకలు వేయడం మొదలు పెట్టారు. అరు కత్తిపోట్లు పొడిచే సరికి గీత కారులోనే మరణించింది. కాని ఆ తరువాత కూడా సంజయ్ లొంగ లేదు. కత్తి లాక్కుని బిల్లాను గాయ పరచాడు. కాసేపటికి అతని ప్రాణాలు గాలిలో కలిసి పోయాయి. శవాలను రోడ్డు ప్రక్కన తుప్పల్లో పడేసిన అనంతరం కారును ఒక పెట్రోలు బంకునకు తీసుకువెళ్లి భ్రష్టం గా కడిగారు.

ఆ మర్నాడు బిల్లా రైల్లో బొంబాయి వెళ్లిపోయాడు. రంగా మాత్రం ఢిల్లీలోనే వున్నాడు. బొంబాయిలో బిల్లా ఒక టాక్సీని దొంగిలించి అందులో ఆగస్టు 30 న ఢిల్లీకి తిరిగి వచ్చాడు. ఆ తరువాత ఆగ్రాకి వెళ్ళి, కుట్లు వూడదీయించు కున్నాడు.

అరెస్టయినప్పుడు బిల్లా దగ్గిర ఒక రెగ్జీన్ సంచి దొరికింది. దాని మీద మహమ్మద్ అబ్దుల్ ఘనీ పేరు అరబిక్ భాషలో వుంది. బొంబాయిలో ఈ మధ్య ఇద్దరు అరబ్బులని హత్య చేసినది బిల్లాయే నన్న అనుమానం దీనితో మరింత ధృఢ పడింది. ఈ సంచి మృతులలో ఒకరిదని భావిస్తున్నారు. బిల్లా దగ్గిర ఢిల్లీ నుంచి బొంబాయికి, ఇటావర్ నుంచి ఆగ్రాకు తీసుకున్న రైలు టిక్కెట్లు, కారు పనిముట్లు, ఫియట్ కార్లు దొంగిలించడానికి కావలసిన తాళాలు, ఒక బొమ్మ పిస్తోలు, 0.32 పిస్తోలు తూటాలు, బంగారం గొలుసులున్న రెండు వాచీలు దొరికాయి. రంగా దగ్గిర 13 సెంటీ మీటర్ల బాకు, రక్తం మరక లున్న మరో కత్తి, నల్లపాంటు, తెల్ల బొక్కా దొరికాయి. హత్యకు ఉపయోగించినవి ఈ కత్తులేనని భావిస్తున్నారు. పశ్చిమ ఢిల్లీలోని సర్పాత్‌లో బిల్లా రంగా వో ఇల్లు తీసుకున్నారు. అరెస్టవకుండావుంటే అందులో చేరి వుండేవారన్న మాట.

ఇంతకు ముందు జగల్ కిశోర్ అనే అతన్ని లొంగ దీసుకుని బిల్లా రంగా అతని చేత కూడా పేరాలు చేయించారు. అతను ఎలాగో తప్పించుకు పారిపోయి పోలీసులకు దీనిని గురించి చెప్పాడు. జగల్ కిశోర్ ఒక బారులో పని చేసేవాడు. రంగా బిల్లాను అతనికి పరిచయం చేస్తూ అతని పేరు అన్వర్ అని దుబాయ్ నుంచి వచ్చాడని చెప్పాడు. అయితే తరువాత అసలు విషయం తెలిసినప్పుడు మరో హత్య చేయడం నాకు కష్టం కాదంటూ బిల్లా అతన్ని బెదిరించాడు. ఢిల్లీలోని బుద్ధ జయంతి పార్కులో ఒక బొంగతనం చేసిన అనంతరం జగల్ కిశోర్ బొంబాయికి పారిపోయాడు.

ఈ సంవత్సరం మార్చిలో పోలీసులు బిల్లాను, అతని అనుచరులు వామన్ జిక్కర్ జైకర్ (35) జగదీష్ అయోధ్య ప్రసాద్‌లను అరెస్ట్ చేశారు. అతని గురించి జనం వినడం అదే మొదటిసారి. అప్పుడు అతని దగ్గిర రు. 40 వేలు దొరికింది. అప్పటికే అతని మీద 6 దొంగతనం కేసులు, 2 హత్య కేసులు వున్నాయి. అతని అనుచరుడు నుదీ సంపూర్ణానంద్ మోసానికి మార్చి 2 న హత్య చేశాడన్నది ఒక అరోపణ. అంతకు ముందు తన ప్రియురాలితో బొంబాయి బీచిలో విహరిస్తున్న రామచంద్రప్రేమ్ అనే వ్యాపారిని బిల్లా పొడిచాడు. ఆ అమ్మాయి తప్పించుకు పారిపోయింది గాని ప్రేమ్ అనుపత్రితో మరణించాడు.

ఆ తరువాత ఇద్దరు అరబ్బులను హత్య చేసినది కూడా ఇతనేనని పోలీసులకు అనుమానం కలిగింది. రామన్‌రాఘవ్ ఒకప్పుడు అనేక హత్యలుచేసి బొంబాయిని టారెత్తించాడు. ఆ తరువాత ఇటీవలి కాలంలో తెలిసి అంత సంచలనాన్ని సృష్టించినది బిల్లాయే.

ఇంతకీ అమాయికురైన వసి పిల్లలను ఎందుకు హత్య చేశాడో పోలీసులకు అంతు బట్ట లేదింకా. అయితే వారిని ఎక్కడో దాచి వారి తండ్రి దగ్గిరనించి డబ్బు గుంజే యత్నములో ఎత్తుకు పోయాడని, వారు తిరుగబడే సరికి హత్య చేశాడని అనుమానిస్తున్నారు. ఆ బాలికను మానభంగం చేసే ఉద్దేశ్యంతో వారిని అపహరించి వుండవచ్చుననేది మరో అనుమానం.

కర్నాటక కాంగ్రెస్‌లో తిరుగుబాటుకు నాంది

బెంగుళూరు, సెప్టెంబరు 10:

"ఉభయ కాంగ్రెస్‌ల సమైక్యతలో విశ్వాసంగల" కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని ఈ విషయంలో ఆసక్తిగల శ్రీ కె. లక్కప్ప ఇతర కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేయనిర్ణయించడంతో కర్నాటక ప్రదేశ్ కాంగ్రెస్ తిరుగుబాటు నెదుర్కోవలసిన స్థితిలో పడింది.

జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శనివారం అక్కడ సమావేశమై ఈ కార్యకర్తల సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నిశ్చయించారు. ఈ సంగతిని ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన శ్రీ లక్కప్ప పత్రికలవారికి తెలియచేశారు. మాజీ మంత్రులు శ్రీ ఎస్. ఎం. కృష్ణ, శ్రీ చిక్కేగౌడ, (శ్రీ బి. జి. భగవాన్ (ఎం. ఎల్. సి.), ఏడుగురు డి. సి. సి.ల అధ్యక్షులు ఈ సమావేశానికి హాజరైనారని ఆయన చెప్పారు. ఇలా కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేయడం పార్టీ నిబంధనావళికి అనుగుణమేనని ఆయన అన్నారు.

శ్రీ ఎస్. ఎం. కృష్ణతో కార్యావరణసంఘం ఒకదానిని కూడా ఏర్పాటు చేశారు.

కె. పి. సి. సి. కార్యవర్గం, డి. సి. సి. అధ్యక్షులను సమావేశ పరచ వలసిందిగా చేసిన అభ్యర్థనను సి. సి. సి. అధ్యక్షుడు శ్రీ పాటిల్ తిరస్కరించడంతో ఇలా పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటుకు వీరే నిర్ణయించారు.

శ్రీ లక్కప్ప ప్రకటన తమకుఆశ్చర్యం కలిగించలేదని, పార్టీ కార్యకర్తల సమావేశాన్ని సమర్థించే వారందరినీ, ఇందిరా కాంగ్రెస్‌లో చేర్చే ప్రయత్నం జరిగిందని శ్రీ పాటిల్ వేరొక ప్రకటనలో తెలియచేశారు. తమ వ్యక్తిగత చర్యలను సమర్థించు కోడానికి తమ తప్పుడు చర్యలకు గౌరవం సంపాదించేందుకు దీనినంతటినీ, ఆదర్శవాదంగా ప్రచార చేస్తున్నారని ఆయన అన్నారు.

తన రాజకీయ ప్రయోజనాలను నిర్లక్ష్యం చేసుకుని పోక్కు ప్రతి ఒక్కరికీ ఉన్నా, పార్టీ గౌరవాన్ని మంట గలిపే విధంగా క్రమ శిక్షణను ఉల్లంఘించే వారిగురించి తీవ్రంగా ఆలోచించాల్సి ఉంటుందని, అలాంటి వారిపై చర్యతీసుకోడానికి వెనుకాడేది లేదని శ్రీ పాటిల్ హెచ్చరించారు.

ముస్సిపల్ కార్మికుల కోర్కెలపై త్వరలో ఉత్తర్వులు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10:

వివిధ పురపాలక సంఘాలలోని ప్రజారోగ్య కార్మికుల కోర్కెలను ప్రభుత్వం పరిశీలిస్తోందనీ, కొన్ని కోర్కెలపై వచ్చే కొద్ది రోజుల్లో ఉత్తర్వులు జారీచేయడం జరుగగలదని భావింపబడుతోందని పురపాలక శాఖా మంత్రి శ్రీ వడ్డె నాగేశ్వరరావు విజ్ఞప్తి చేశారు.

కోస్తా ఆంధ్ర, రాయలసీమ (పాంతాలలో వివిధ పురపాలక సంఘాలలోని ప్రజారోగ్య కార్మికులు పని నిలుపుచేసినట్లు సమాచారం అందుతోందనీ, సమ్మె చేస్తున్న కార్మిక నాయకులను తాము సానుకూలం కలుసుకొనగలమని శ్రీ నాగేశ్వరరావు నిన్న సాయంత్రం రాష్ట్ర శాసనసభలో ఒక ప్రకటన చేశారు.

కార్మికులు సమ్మెకు పూనుకోవడంలో న్యాయం లేదని అంటూ, ప్రజలకు అసౌకర్యం కలుగకుండా ఉండేందుకు కార్మికులంతా తమ పనులో ప్రవేశించవలసిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో మలేరియా

బెంగుళూరు, సెప్టెంబరు 10:

1977లో దేశంలోని రాష్ట్రాలన్నిటిలోకి గుజరాత్‌లో మలేరియా అధికంగా ఉన్నదనీ, టక్కింలో తక్కువగా ఉన్నదనీ, పార్లమెంటు జాతీయ మలేరియా నిర్మూలన కార్యక్రమం ప్రాంతీయ డైరెక్టరు డాక్టర్ ఆర్. శ. రాయ్ తెలియ జేశారు.

గుజరాత్‌లో 1977లో 7.13 లక్షల మందికి మలేరియా వచ్చిందనీ, సిక్కింలో 107 మందికి మాత్రమే వచ్చిందని చెప్పారు.

నెల్లూరు, సెప్టెంబరు 10

నెల్లూరులో సమితి మండల వికాసాధికారి శ్రీ టి. వెంకటేశ్వరరెడ్డి అభ్యుదయ సాక్షర మిక పాలకులకు ప్రారంభోత్సవం చేశారు.

ప్రధాని పదవిపై వ్యామోహం జనతా సంక్షోభానికి కారణం

కలకత్తా, సెప్టెంబరు 10 : ప్రధాని పదవి పట్ల ఇద్దరు వ్యక్తులకు కల వ్యామోహమే జనతాపార్టీలో ఏర్పడిన సంక్షోభానికి మూలకారణమని పార్టీ ప్రధాన కార్యదర్శి, పార్లమెంటు సభ్యుడు శ్రీ బిజయ్‌సింగ్ నహార్ తెల్పారు.

ఆయన సోషలిస్టు డెమొక్రాటిక్ ఫోరమ్ తూర్పుప్రాంత సమావేశంలో ప్రసంగించారు. ఆయన (శ్రీ మురార్జీ, చరణ్‌సింగ్‌లను పేరుపెట్టి చెప్పకుండా ఇద్దరు వ్యక్తులకు ప్రధాని పదవి పట్ల వ్యామోహమే జనతా సంక్షోభానికి కారణమన్నారు. రాజకీయ పక్షం ఒక వ్యక్తికోసం కాదని, స్వార్థప్రయోజనాలను సాధించుకోవడానికి దానిని ఉపయోగించుకోరాదనే విషయాన్ని వారు మరిచిపోతున్నారన్నారు.

తర్వాత శ్రీ నహార్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూ ఈ ఇద్దరు వ్యక్తులు ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్, మాజీ హోంమంత్రి శ్రీ చరణ్‌సింగ్ అని తెల్పారు.

ఆదివారం రేసు ఫలితాలు

హైదరాబాదు, సెప్టెంబరు 10 : ఆది, వారంనాడిక్కడ జరిగిన రేసుల ఫలితాలు ఈ విధంగా ఉన్నాయి :—

మొదటి రేసు :— 1. షైటో అబ్బ (కరన్‌సింగ్) 2. ది ప్రెసిడెంటు (ఆర్. కార్నర్) 3. నేషన్స్ ప్రైడ్ (షఫీక్) 4. ఆటమ్ గోల్డ్ (కృపాల్‌సింగ్)

విన్ : రు. 8, ప్లేసులు : రు. 6, రు. 8, పో : రు. 21, క్వి : రు. 15

రెండవ రేసు : 1. హై ఎస్టీమ్ (ఉమ్రిగర్) 2. హన్ (దీపక్) 3. పేరి మోహక్ (మహమ్మద్ నూర్గిర్) 4. శంన్ (మనోహర్)

విన్ : రు. 15, ప్లేసులు : రు. 5, రు. 6, రు. 6, పో : రు. 26, క్వి : రు. 10

మూడవ రేసు : 1. వనోవా (సమర్‌సింగ్) 2. స్టిలెటో (ఆర్. కార్నర్) 3. పాండంట్ (యూసుఫ్ ఖాన్) 4. డివైన్ జ్యాయల్ (దీపక్)

విన్ : రు. 80, ప్లేసులు : రు. 14, రు. 12, రు. 12, పో : రు. 4618, క్వి : రు. 623

నాలుగవ రేసు : 1. మానిటూ (వి.సింధే) 2. ఇనిటోంబి (ఎస్. రూబెన్) 3. బ్రైట్‌లా (ఆర్. కార్నర్) 4. విలర్డ్ ప్రిన్స్ (జగదీష్)

విన్ : రు. 5, ప్లేసులు : రు. 6, రు. 6, రు. 14, పో : రు. 8, క్వి : రు. 10

ఐదవ రేసు : 1. స్టార్ చాంపియన్ (ఆర్. కార్నర్) 2. జెట్ బ్రైనర్ (ఉమ్రిగర్) 3. పయోంగిటూ (కరన్‌సింగ్) 4. సోలో రే (మాథ్యూస్)

విన్ : రు. 33, ప్లేసులు : రు. 7, రు. 9, రు. 6, పో : రు. 307, క్వి: రు. 126

ఆరవ రేసు : 1. మనోరంజన్ (ఉమ్రిగర్) 2. విజిలింగ్ కవలియర్ (కనిలాల్) 3. గోల్డ్ బిడ్డి (కలిముద్దిన్) 4. పరిజాద్ (సమర్‌సింగ్)

విన్ : రు. 12, ప్లేసులు : రు. 8, రు. 14, రు. 12, పో : రు. 107, క్వి: రు. 77

ఏడవ రేసు : 1. జేపికర్ (ఆర్. కార్నర్) 2. క్లాత్ ఆఫ్ గోల్డ్ (స్యారు) 3. డస్టీ ఫాగ్ (ఆర్. డబ్ల్యు. ఆల్‌వర్డ్) 4. టిలానే (మహమ్మద్ ఖాన్)

విన్ : రు. 22, ప్లేసులు, రు 6, రు. 5, రు. 5, పో : రు. 29, క్వి : రు. 17.

జాక్‌పాట్: రు. 8027 (21 టిక్కెట్లు)

జాక్‌పాట్ కన్సోలేషన్: రు. 938 (77 టిక్కెట్లు)

ట్రిబుల్ : రు. 159 (343 టిక్కెట్లు)

మొదటితరాలా : రు. 7527 (5 టిక్కెట్లు)

రెండవ తరాలా : రు. 432 (9 టిక్కెట్లు)

మూడవ తరాలా: రు. 94 (30 టిక్కెట్లు)

బట్టతలను బుర్రతలగా మార్చేమందు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

బట్టతలవారు ఇక భయపడనక్కర లేదు. వారికి నరప్రసాదం లాంటి మందును అమెరికా అలబామా విశ్వ విద్యాలయ వైద్య కేంద్రంలో డా. లియోపోల్డ్ నూంబెర్గరనిపెట్టి శారు.

ఈ చర్మ శాస్త్రజ్ఞుడు 20 వేలు అపోహ్రాలు తబ్రబద్ధలు కొట్టుకొని శోధించిన మందును క్రింలాగ నెత్తికి రాసుకోవడ్డం, రాసుకోవడమేమిటి కొన్ని వెంట్రుకలు జుబుకు. భూమిలాంటి తల పైనా పెరిగిన మట్టేత్రంలా తయారవుతుందిట.

కోర్టుకు వెళ్లని వారి కూడ పన్ను తగ్గించే సూచన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 10: పురపాలక సంఘాల్లో పన్నుల తగ్గింపుపై హైకోర్టు యిచ్చిన తీర్పు, రిట్ పిటిషన్‌లు దాఖలు చేసిన వారికి గాక, ఇతరులకు కూడా వర్తింప చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేయగలదని, పురపాలకశాఖ మంత్రి శ్రీ వడ్డే నాగేశ్వరరావు విస్తృత ఉదయం శాసనసభలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

నెల్లూరు, వరంగల్ పురపాలక సంఘాల పన్ను విధింపుపై కొందరు హైకోర్టులో దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లపై యిచ్చబడిన తీర్పు గురించి శ్రీ ఎం. వెంకయ్య నాయుడు, శ్రీ సి. జంగారెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబిస్తూ మంత్రి ఈ విషయం చెప్పారు.

రిట్ పిటిషన్‌లు దాఖలు చేసిన వారికే తీర్పు వర్తిస్తుందని తొలుత మంత్రి చెప్పారు. పన్ను పన్న వారు మాత్రమే కోర్టుకు వెళ్లగలరనీ, కారణ వెళ్లగల శక్తిలేని వారికి కూడా ఈ తీర్పు వర్తింప చేయాలని శ్రీయుతులు వెంకయ్యనాయుడు, జంగారెడ్డి, పూలసుబ్బయ్య, చీకటి పరశురామనాయుడు, కె. వి. సుబ్బారెడ్డి ప్రభృతులు పట్టుపట్టారు. హైకోర్టు ఒక తీర్పు యిచ్చాక అది అందరికీ వర్తింప చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీ భట్టం శ్రీరామమూర్తి సూచించారు. మిగిలిన వారికి కూడా తీర్పు వర్తించే విధంగా ఉత్తర్వు జారీ చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

అవసరమైనప్పుడే సలహా ఇస్తాను: చంద్రశేఖర్

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10:

అనవసరమైన విషయాలలో నా సలహా అడగాలని కోరుకోను అన్నారు జనతా పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్.

ప్రధాని శ్రీ మురార్జీదేశాయ్ తనను సంప్రదించడంలేదని అన్నట్లుగా కొన్ని పత్రికలలో వచ్చిన వార్తల గురించి ప్రశ్నించగా శ్రీ చంద్రశేఖర్ పై విధంగా అన్నారు.

"నా సలహా అనవసరమైన విషయాలలో అడగాలని కోరుకోను. నా సలహా అవసరమైనప్పుడు ఎవరూ నన్ను నిర్లక్ష్యం చేయలేరు. అందువల్ల నేను ఫిర్యాదు చేయవలసింది ఏమీ లేదు" అన్నారు శ్రీ చంద్రశేఖర్.

కాయతోలుచు పచ్చపురుగులు మీ ప్రత్తిపంటను నాశనం చేస్తున్నాయా ?



నువాన్‌ని

పిచికారి చేసి పచ్చపురుగులను అతి శక్తివంతముగా అరికట్టండి

- నువాను ఈ క్రింది మూడు విధములుగా వినియోగించి.
- పచ్చపురుగులను వెంటనే చంపును స్పర్శచేతను, విష లక్షణం వలనను, మందు తగిలిన భాగములను తినుటవలనను.
- అంతేగాక తెల్లదోమను, పెంకు పురుగులను మరియు రసము పీల్చుపురుగులను కూడ నువాను అతిశక్తివంతముగా అరికట్టును.

పచ్చపురుగులతో పాటు ఆకుముచ్చ, కాయతుళ్ళు, తెగుళ్ళు రసిపించిన ఎడల నువాను మందు నీటిలో కుమాన్ ఆయిల్‌ను కూడ కలపండి.

RADEUS/CG-C-3/78

సిబా-గైగీ లిమిటెడ్ ఇండియా లిమిటెడ్



ఎల్.ఐ.సి మనీ బ్యాక్ పాలసీ

(ఇప్పుడు రెండు క్రొత్త రకాలుగా లభిస్తోంది—

20 మరియు 25 సంవత్సరాలవి.

ఎల్ఐసి మనీ బ్యాక్ పాలసీ ఇప్పుడు 20 మరియు 25 సంవత్సరాల కాలపరిమితులలో లభిస్తున్నాయి. (ముందున్న 12 మరియు 15 సంవత్సరాల కాలపరిమితులవిగాక)

20 సంవత్సరాలయోజన (భీమా చేసిన సొమ్ము రూ 10,000లు అనుకోండి)

మీకు లభించేది:

5 సంవత్సరాల అనంతరము—రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత—రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత—రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత మిగతా రూ. 4,000

దీనితోపాటే 20 సంవత్సరాలకు రూ. 10,000 ల మీద బోనస్

కాగా పూర్తికాలపరిమితి పర్యంతమూ భీమా చేసిన మొత్తానికి రక్షణ.

25 సంవత్సరాల యోజన (భీమా చేసిన సొమ్ము రూ. 10,000లు అనుకోండి)

మీకు లభించేది:

10 సంవత్సరాల అనంతరము—రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత రూ. 2,000

మరొక 5 సంవత్సరాల తరువాత మిగతా రూ. 4,000

దీనితోపాటే 25 సంవత్సరాలకు రూ. 10,000ల మీద బోనస్.

కాగా పూర్తికాలపరిమితి పర్యంతమూ భీమా చేసిన మొత్తానికి రక్షణ.

ఇక మీ అవసరాలను—పెళ్లి, విద్య, విహారయాత్ర లేక నగదుతో ఇల్లు కొనుక్కోడం వగైరా మీ ప్రత్యేక అవసరాలకు ఉపయోగించుకోవచ్చు. దీర్ఘకాలిక రక్షణ పూర్తి లాభాలను అనుభవిస్తూనే.

పూర్తి వివరాలకు మీ ఏజెంటును సంప్రదించండి.

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

జీవిత భీమాను మించినది మరియొకటి ఏదియు లేదు.

LIC/54

జంటనగరాలలో సినిమాలు

తెలుగు:— శ్రీరామ పట్టాభిషేకం—శాంతి, కమల్, శోభన, పారిజాత, శ్రీదేవి, శామ్. అనుకున్నది సాధిస్తా—సుదర్శన్ 70. రాజేశ్వర్. వయసు పిలిచింది—బాలాజి. జగన్మోహిని—సాగర్, మిరర్వా. సింహగర్జన—సంగం. పదహారేళ్ళ వయసు—సుదర్శన్ 35, అంజలి. మరోచరిత్ర— దీపక్. సింహబలుడు—వెంకటేశ్, చిత్రాణి. రావు కృష్ణులు—శారద. మల్లెపూవు— జయభేరి. పార్టీలు పున్నమ్మ— సెలెక్ట్, యుగ పురుషుడు— అప్సర, సర్తాజ్.

హిందీ:— దేశ్ పరదేశ్— లత, అల్కా. సుభాష్, ప్రకాశ్, బసంత్, మీరా, రామ్ ది యేట రు. ఆంఖ్ మిచోలీ కె జ రూ కో సే—రాయ్ ల్. సత్యం శివం సుందరం— దిల్‌షాద్, శ్రీకాంత్. తృష్ణ—అశోక్, సుధా, సంగీత్. డాన్—తారకరామా. కస్మేవాదే— విక్రాంతి. దామాద్—సన్‌రంగ్. ఉస్తాద్‌కే ఉస్తాద్— పాలెస్. పాలీజా—రీగల్. లోటీ కుడా అపూర్ మినాక్ — రహత్ మహల్. జిందగి — మనోహర్. దుల్హన్ వహి జోష్‌ఫియా మస్‌భాయే— రామకృష్ణ 35. త్రిశూల్— రామకృష్ణ 70. దీవార్—నూబుల్. కాజల్— కల్పన. అప్నాపన్—సత్య, లజంతా. తాజమహల్—అశా. మేరే హుజూర్—క్రిష్ణ. అన్—జగత్

ఇంగ్లీషు:— ఎంటర్ ది డ్రాగన్—స్కైలైన్. లిప్ అండ్ టెట్ డై — శ్రీనివాస 35, నటరాజ. స్కైరైడర్స్—ప్లాజా. లెటజ్ డూ ఇట్ ఎగైన్— టివోలి. ది బైబిల్ — లిబర్టీ. లవ్‌స్టోరీ — లైట్ హౌస్.

మలయాళం:—అలింగనం— శ్రీలాండ్.

ఉదయం సినిమాలు

తెలుగు:—పంజరంలో పసిపాప—సాగర్. సింహగర్జన—విక్రాంత్. వయసు పిలిచింది—శాంతి. మల్లెపూవు—సుదర్శన్ 35. భక్త తుకారాం—సుదర్శన్ 70. దత్తపుత్రుడు—మినర్వా. మరో చరిత్ర—అంజలి. జగన్మోహిని—సంగం. స్వర్గసీమ—వెంకటేశ, రాజేశ్వర్. శ్రీకృష్ణావతారం— దీపక్. వాల్మీకి—మీనా. చీకటివెలుగులు— కల్పన

హైదరాబాదులో సంగీతం పరిశోధన శిక్షణా కేంద్రం

హైదరాబాదు, సెప్టెంబరు 10: సంగీతం ముద్దును స్టేజిమీద ప్రదర్శించడానికి కళలలో పరిశోధన, శిక్షణకు ప్రఖ్యాత సితార విద్వాంసుడు పండిట్ రవి శంకర్ సారథ్యం, ఆదేశదండలు, ఆశీస్సులతో ఇక్కడ ఒక కేంద్రం నెలకొల్పబడుతున్నది.

పండిట్ రవిశంకర్ పత్రికా విలేకరులతో మాట్లాడుతూఇటువంటి కేంద్రాన్ని ఏర్పాటు చేయడానికి హైదరాబాదు అనువైన ప్రదేశమని, భువుగోళికంగా హైదరాబాదు అట్టి స్థానంలో ఉన్నదని, దేశంలోని వివిధప్రాంతాల సంస్కృతులకు ఇది కూడలి అనితెల్పారు.

ఆయన జెనాలస్‌లో 'రింపా' (రిసెర్చి ఇన్ మ్యూజిక్ అండ్ ఫర్‌ఫార్మింగ్ ఆర్ట్స్) అనే పేరుతో ఒక సంస్థను నెలకొల్పారు. ఆ సంస్థ కళాకారులు, తదితర నిపుణుల మార్గదర్శకత్వంలో హైదరాబాదు కేంద్రానికి విస్తారంగా సాయపడుతుందని తెల్పారు.

హైదరాబాదు, కేంద్రం ప్రధానలక్ష్యాలు, రింపా లక్ష్యాలు ఒకటిగానే ఉంటాయని హైదరాబాదు కేంద్రం ధర్మకర్తలలో ఒకరైన శ్రీ రామారావు తెల్పారు. పరిశోధన, ప్రాక్టిస్, ఆర్కైవ్స్‌లను నిర్వహించడం, రికార్డింగు, బోధన, కచేరీలను నిర్వహించడం ఈ కేంద్రం యొక్క లక్ష్యాలు.

న.దినిపై కేసు: ఆరోపణ పత్రాల సమర్పణ

కటక్, సెప్టెంబర్ 10: ఒరిస్సా మాజీ ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథిపై చీఫ్ జుడీషియల్ మేజిస్ట్రేటు శ్రీ ఎస్. కె. జెహరా ముందిప్పుడు కాంగ్రెస్ సానీరు కేసుకు, నురో కేసుకు సంబంధించి పోలీసుల వద్దనున్న పత్రాలను ఒరిస్సా పోలీసు విభాగం వారు సమర్పించారు.

ఈ కేసులో మరో నిందితుడు, ఒరిస్సా సి. పి. సి. మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీరామనాథ్ పాండా, ఈయన ప్రస్తుతం భువనేశ్వర్ నుంచి విస్తున్న దరిత్రి దినపత్రికకు సంపాదకత్వం వహిస్తున్నారు.

పోలీసులు సమర్పించిన పత్రాలలో స్వాధీనం చేసుకున్న వివిధ పత్రాలజాబితా, ఛార్జీ చేసిన చెక్కులు, సొక్కుల వాంగ్మూలాలు, ఇతర పత్రాలు వున్నాయి.

శ్రీమతి శతపథి కోర్టుకు రానందువల్ల ఈ పత్రాలు ఆమె న్యాయవాదికి అందజేశారు.

బిల్లా, రంగాలను పట్టుకున్న 4గురు సైనికులకు రు. 50 వేలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 10: నిన్న తెల్లవారు జామున కల్కా మెయిల్‌లో బిల్లాను అతని అనుయాయుడు రంగాను పట్టుకున్న నలుగురు ఆర్మీ జవాన్లకు ఏభై వేల రూపాయల బహుమతి ప్రకటించబడుతుంది.

బిల్లాను అరెస్టు చేసి తెచ్చిన వారికి కాని, అతని ఆచూకీ తెల్పి అతడిని అరెస్టు చేయడానికి సాయపడే వారికి కాని రు. 50,000 బహుమతి ఇస్తామనిఢిల్లీ బొంబాయి పోలీసులు పౌకా నిచ్చింది అధికారి, కొన్ని సంస్థలు ప్రకటించడం జరిగింది. భారతలో ఒక నేరస్థుని పట్టుకోవడానికి ఇంతవరకు ప్రకటించబడిన పెద్ద బహుమతులలో ఇదొకటి.

బిల్లా, రంగాలను పట్టుకున్న నలుగురు జవాన్లు, నాయక్ బి. గాంధి, సిపాయి ఏ. విఠ్ఠల్, గన్నర్ గోకులసింగ్, రిఖైర్ధిలాన్, నాయక్ గురుతేజసింగ్.

ఈ నలుగురు జవాన్లు బిల్లా రంగాలను రైళ్ళను దోచుకునేదొంగలుగా అనుమానించి నిలిచి వారిని రైల్వే పోలీసుస్టేషనుకు తీసుకుని అప్పగించారు.

బిల్లా, రంగాలు కల్కా మెయిల్ మిలిటరీ కంపార్టుమెంటుల ఎక్కినప్పుడు వారు సైన్యంలో ఏని చేస్తున్నట్టు బుజువు చేసుకోవాలని పెట్టెలోని వారు కోరారు. అప్పుడు రంగా, గుర్తింపు పత్రాలు తీసి వారికి చూపించమంటావా అని బిల్లాతో అన్నాడు.

వారి భాషలో (అంటే వారి మాటల్లోని గూఢార్థం) కత్తిని లేక పిస్తోలును బైటికి తీసి జడిపించమంటావా అని అర్థమని పోలీసు కమీషనరు శ్రీ జె. ఎస్. చతుర్వేది తెల్పారు.

కాని వారు తమ ఆయుధాలను బైటికి తీసే లోపలే ఈ నలుగురు జవాన్లు వారి మీద పడి వారిని గట్టిగా పట్టుకున్నారు. బిల్లా రంగాలు పెట్టెలో ఎక్కినప్పుడు ద్వారం వద్దే ఈ జవాన్లు వారిని లోపలికి రానివ్వకుండా అడ్డుకున్నారు.

—:o:—

రాష్ట్రంలో సి.పి.ఐ (ఎం ఎల్.) ప్రముఖ వర్గాల కలయిక

హైదరాబాదు, సెప్టెంబరు 10 ప్రజల ప్రజాస్వామ్య పాక్షంపై జరిపిన దాడిచేస్తున్న పాలకవర్గాలను లిప్తికొట్టేందుకు ప్రజాస్వామ్యవ్యవస్థాన్ని విశాల ప్రాతిపదికపై నిర్మించాల్సిన అవసరం ఉందని ఆంధ్రప్రదేశ్‌లోని మార్క్సిస్టు—లెనినిస్టు పార్టీలోని రెండు ప్రధానవర్గాలు భావించాయి. శ్రీ చంద్ర పుల్లారెడ్డి, శ్రీ సత్యనారాయణసింగ్‌ల నాయకత్వంలోని వర్గం, శ్రీ కొండపల్లి సీతారామయ్య, శ్రీ కె. జి. సత్యమూర్తి నాయకత్వంలోని వర్గం కలిసి గత సోమవారం ఒకేవేదికపీదికి వచ్చాయి.

శ్రీయులురు కె. జి. సత్యమూర్తి, "విమోచనం" పత్రిక సంపాదకుడు శ్రీ డి. వి. కృష్ణారెడ్డి, నేమూలపల్లి వెంకటరామయ్య ఇక్కడ జరిగిన ఈ సమావేశంలో ప్రసంగించారని ఈ బృందం విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటన తెలియచేస్తోంది.

నక్సల్‌బారీ పోరాటం అణిగిపోయిందని, శ్రీకాకుళం, గోదావరి లోయల్లో జరిగిన పోరాటాలు, ప్రస్తుతం కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల్లో సాగుతున్న పోరాటాలు ఆ నక్సల్‌బారీ రైతు పోరాటంలో భాగమేనని ఈ నాయకులు అన్నారు.

దేశంలో భూస్వామ్య విధానం అంతం అయిందనడంతప్పని, దాన్ని అంతమొందించాలని భూస్వాములను తొలగించడానికి విశాల ప్రాతిపదికపై ప్రజాస్వామ్య పోరాటం సాగాలని శ్రీ సత్యమూర్తి వివరించారు.

'ఒలింపస్' పత్రిక సంపాదకుడు శ్రీ కేశవరావు దూబడ్, తార్కుండేకమి సభ్యుడు శ్రీ కె. జి. కన్నబిరాన్ రాష్ట్ర సివిల్ లిబర్టీస్ కమిటీ కన్వీనరు శ్రీ ఎం. రంగనాథం "పోలీసుల దమనకాండను ఖండిస్తూ ప్రసంగించారు.

'అవినీతికి వ్యతిరేకంగా ఉద్యమం'

లక్నో, సెప్టెంబరు 10: ఢిల్లీలో అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు ముఖ్యంగా జనతాపార్టీ కార్యకర్తలు ఉద్యమం లేవదీయాలని శ్రీ రాజనారాయన్ పిలుపు ఇచ్చారు.

ప్రాథమిక పాఠశాలకై ప్రభుత్వానికి విజ్ఞప్తి

వెంకూపురం, సెప్టెంబరు 10: నూగూరుతాలుకా వెంకూపురం సమితిలో 207 గ్రామాలలో 52537 జనాభాలో ఇటీవలనే సర్వేవలన సమితిలో 5 నుంచి 11 సం. లు వయస్సుగల బాలబాలికలసంఖ్య 9476 మంది ఉన్నారని తేలింది. ప్రస్తుత సమితిని 56, ప్రైవేటు మేనేజ్‌మెంటుని 16 పాఠశాలలు ఉన్నాయి. 3450 విద్యార్థులు ఉన్నారు. 1978 సం. లో సమితి నూతనంగా 3 పాఠశాలలను ప్రారంభించింది. 575 మందిని నూతనంగా పాఠశాలలలో చేర్పించారు. ఇంకను 5500 మందిని పాఠశాలలో చేర్పించటానికి కనీసం 20 ప్రాథమిక పాఠశాలలు కావాలని మంజూరు చేయవలసిందిగా సమితి బి. డి. ఒ. శ్రీ సిహెచ్. జానకి రామయ్య ప్రభుత్వాన్ని కోరినట్లు తెలియ చేసినారు.

బీహారు పరదలు

పాట్నా, సెప్టెంబరు 10: అలహాబాదువద్ద గంగనీటిమట్టం పెరుగుతున్నందున మెళుకువలో వుండవలసిందిగా ఇంజనీర్లను బిహారు ఇరిగేషనుశాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రీ యు. కె. వర్మ హెచ్చరించారు. గండ్లు పడకుండా జాగ్రత్తపడాలని కోరారు. బకా రునంది భగల్‌పూరు నరకు నీటిమట్టం పెరగవచ్చునని తెలిపారు.